వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 23, సెప్టెంబర్ 2025 16 పేజీలు





# గిరి"జనజాతర"పై సీఎం రేవంత్
# ప్రత్యేక దృష్టి..

## మేడారం మెరవాలి... పర్యావరణం పెరగాలి...

- సీఎం స్థాయిలో జాతరపై సమీక్ష చేపట్టిన తొలి సిఎం
- మేడారంను ప్లాస్టిక్ ఫ్రీ జోన్ గా మార్చాలని ప్రజల వినతి
- కంకవనాల రూపు మారుతున్నాయి
- గత జాతరలో మిగిలిన చేదు జ్ఞాపకాలు
- పచ్చని అడవుల్లో పర్యావరణ కాలుష్యానికి కారకాలు..
- గిరిజన బిడ్డల భవిష్యత్తు మనుగడకు ప్రమాద గంటికలు
- మేడారం మరో మూసినదిలా కాకుండా చేయాలి ప్రణాళికలు
- సీఎం దృష్టి సారిస్తే మురువనున్న పచ్చని వనాలు
- నాటి కలెక్టర్ ఆలోచనలకు.. నేటి కలెక్టర్ సారుద్యంలో అడుగులు పడితే మేడారంలో అద్భుతాలే
- మేడారం భూమి పొరల్లో ప్లాస్టిక్ గాజు వ్యర్థాల కుప్పలు..



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :** వాగు, వంకల సెలయేర్లతో... పచ్చని పచ్చిక బయళ్లతో... దట్టమైన అడవి అందాలతో.. ప్రకృతిలో మమేకమైన జీవరాశులతో... గిరిజనుల కొమ్ము నృత్యాలతో...డోలు వాయిద్యాలతో... అంబరాన్ని అంటే సంబరాలను తలపించే ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజనుల ఇలవేల్పు మేడారం జాతరను మరింత ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నడుం బిగించింది. గిరి"జనజాతర"పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలన మొదలుకొని తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత అధికారం చేపట్టిన గత ప్రభుత్వాల పాలన వరకు మేడారం జాతర నిర్వహణకు ప్రభుత్వాలు తాత్కాలిక ఏర్పాట్లు చేసేవి. నేటి డిజిటల్ యుగంలో మహా కుంభమేళాను తలపించే గిరిజనుల ఇలవేల్పు ఐన సమ్మక్క సారలమ్మల జాతర అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతికెక్కుతోంది. గిరిజన జాతర నిర్వహణ పై గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా పెద్దగా శ్రద్ధ చూపెట్టిన సందర్భాలు లేవు. తొలిసారిగా సీఎం రేవంత్ రెడ్డి మేడారం జాతర ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఈ క్రమంలో మంగళవారం రోజు మేడారంలో క్షేత్ర స్థాయి సందర్శనకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క వస్తున్నారు.

2లో



లాభాల వాటా 34 శాతం..

# సింగరేణి కార్మికులకు
# దసరా బోనస్..

2లో

- సగటున ఒక్కొక్క కార్మికుడికి రూ.1.95 లక్షల బోనస్
- గత ఏడాదితో పోల్చితే ఒక్కో కార్మికుడికి రూ.8,289 అధికం
- కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 5,500.. మొత్తం రూ. 819 కోట్ల కేటాయింపు

**భూపాలపల్లి, ప్రభాతవార్త :** సింగరేణి సంస్థ 202425 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో సింగరేణి ఉద్యోగులకు 34శాతం లాభాల వాటా బోనస్ చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సచివాలయంలో సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణి నికర లాభాలను ప్రకటిస్తూ లాభాల వాటాను వెల్లడించారు.



### గిరి"జనజాతర"పై

# సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి..

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :** వాగు, వంకల సెలయేర్లతో... పచ్చని పచ్చిక బయళ్లతో... దట్టమైన అడవి అందాలతో..ప్రకృతిలో మమేకమైన జీవరాశులతో... గిరిజనుల కొమ్ము నృత్యాలతో...డోలు వాయిద్యాలతో... అంబరాన్ని అంటే సంబరాలను తలపించే ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజనుల ఇలవేల్పు మేడారం జాతరను మరింత ఘనంగా నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నడుం బిగించింది. గిరి"జనజాతర"పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలన మొదలుకొని తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత అధికారం చేపట్టిన గత ప్రభుత్వాల పాలన వరకు మేడారం జాతర నిర్వహణకు ప్రభుత్వాలు తాత్కాలిక ఏర్పాట్లు చేసేవి. నేటి డిజిటల్ యుగంలో మహా కుంభమేళాను తలపించే గిరిజనుల ఇలవేల్పు ఐన సమ్మక్క సారలమ్మల జాతర అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతికెక్కుతోంది. గిరిజన జాతర నిర్వహణ పై గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా పెద్దగా శ్రద్ధ చూపెట్టిన సందర్భాలు లేవు. తొలిసారిగా సీఎం రేవంత్ రెడ్డి మేడారం జాతర ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఈ క్రమంలో మంగళవారం రోజు మేడారంలో క్షేత్ర స్థాయి సందర్శనకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క వస్తున్నారు. మేడారంలో క్షేత్ర స్థాయికి వెళ్లి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి జాతరకు ముందే ఏర్పాట్ల ప్రణాళిక, ప్రతిపాదనలను పరిశీలించటం ఇదే తొలిసారి. మేడారం పూజరులు, ఆదివాసీ పెద్దలు, మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖులతో జాతర నిర్వహణ, కొత్త నిర్మాణాలపై ముఖ్యమంత్రి మంగళవారం మేడారంలో సమీక్ష నిర్వహించనున్నారు. మేడారం ను ప్లాస్టిక్ ఫ్రీ జోన్ గా మార్చాలని ప్రజల వినతి. మేడారం జాతర నిర్వహణ అనంతరం ఆ ప్రాంతం నుండి సేకరించిన వ్యర్థాలను మేడారం పరిసర ప్రాంతాలైన గుడ్డేలుగులగుట్ట, ఆర్టీసీ బస్టాండ్ వెనుక, కొంగల మడుగు ప్రాంతం, ఊరటం అడవి ప్రాంతాలలో గడచిన కొన్ని సంవత్సరాలుగా వేల టన్నుల ప్లాస్టిక్ బాటిల్లు, డిస్పోజల్ గ్లాసులు, ప్లాస్టిక్ ఆధారిత విస్తారాకులు, లిక్కర్ సీసాలు, ప్లాస్టిక్ కవర్లు పెద్ద ఎత్తున అధికారులు పూడ్చి పెడుతున్నారు. దీనివల్ల ఆ ప్రాంతంలో భూమి విషతుల్యమై, స్థానికంగా జీవరాశుల మనుగడ రానున్న రోజుల్లో ప్రశ్నార్ధకంగా మారనుంది. మేడారం మరో మూసి కాకముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపెట్టి మేడారంలో పూర్తిస్థాయిలో ప్లాస్టిక్, గాజు వ్యర్థాల నిషేధించగా ఇప్పటినుండే చర్యలు చేపడితే జాతర వరకు ప్రజలలో అవగాహన పెరుగుతుందని ముఖ్యమంత్రి మేడారం పర్యటన సందర్భంగా ప్రజలు ముఖ్యమంత్రిని కోరుతున్నారు. కంకవనాల



రూపు మారుతు న్నాయి... వ్యర్థాల గుట్టలుగా... మేడారం భూమి పొరల్లో ప్లాస్టిక్ గాజు వ్యర్థాల కుప్పలు గత జాతరలో మిగిలిన చేదు జ్ఞాపకాలనీప్రజలు అంటున్నారు.పచ్చని అడవుల్లో పర్యావరణ కాలుష్యానికి కారకాలుగా ఈ వ్యర్థాలు మిగులుతున్నాయం టున్నారు. మేడారం పరిసర ప్రాంతాలలో భావితరాల గిరిజన బిడ్డల భవిష్యత్తు మనుగడకు ప్రమాదగంటికలు మోగుతున్నాయని సంకేతాలు ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యానికి నేలకొరిగిన వేల వృక్షాలే ఇందుకు సంకేతమా అని కూడా.. స్థానికులు భావించారు. మేడారం అటవీ ప్రాంతం ప్రస్తుతం వ్యర్థాల గుట్టలుగా మారుతున్న క్రమంలో.. మరో మూసినదిలా మేడారం పరిసర ప్రాంతాలు కాకుండా ప్రణాళికలు చేయాలనీ ముఖ్యమంత్రిని ప్రజలు కోరుతున్నారు. ములుగు జిల్లా కలెక్టర్ గా 2019 నుండి 2020 మేడారం జాతర ప్రారంభం ముందు వరకు పనిచేసిన కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆలోచనల అమలుకు, నేటి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సారథ్యంలో అడుగులు పడితే మేడారం ను ప్లాస్టిక్ ఫ్రీ జోన్ గా మార్చవచ్చుని, కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆలోచనలను సీఎం రేవంత్ రెడ్డి పరిగణలోకి తీసుకుంటే మేడారంలో శాశ్వతంగా ప్లాస్టిక్ ,గాజు వ్యర్థాలకు శాశ్వతంగా చెక్ పెట్టవచ్చు.

# సింగరేణి కార్మికులకు దసరా బోనస్

**లాభాల వాటా 34 శాతం..**

**సగటున ఒక్కొక్క కార్మికుడికి రూ.1.95 లక్షల బోనస్**


**గత ఏడాదితో పోల్చితే ఒక్కో కార్మికుడికి రూ.8,289 అధికంగా లభించనున్న బోనస్**

**కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 5,500**

**మొత్తం 819 కోట్ల రూపాయలు కేటాయింపు**

**సింగరేణి నికర లాభాలు రూ. 6,394 కోట్లు, లాభాల్లో కొత్త ప్రాజెక్టుల కోసం 4,034 కోట్లు కేటాయింపు**

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటన**



**భూపాలపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** సింగరేణి సంస్థ 202425 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో సింగరేణి ఉద్యోగులకు 34!! లాభాల వాటా బోనస్ చెల్లిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. సచివాలయంలో సోమవారం మధ్యాహ్నం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి నికర లాభాలను ప్రకటిస్తూ లాభాల వాటాను వెల్లడించారు. సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరంలో రూ.6,394 కోట్ల రూపాయల నికర లాభాలు సాధించగా, దీనిలో సింగరేణి సంస్థ చేపట్టే కొత్త ప్రాజెక్టుల కోసం రూ. 4,304 కోట్లను కేటాయించడం జరిగిందని, మిగిలిన రూ.2,360 కోట్లు నికర లాభాల్లో 34 శాతం సొమ్ము అనగా రూ. 819 కోట్ల రూపాయలను లాభాల వాటా బోనస్ గా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. సింగరేణిలోని సుమారు 41,000 మంది కార్మికులకు 34!! లాభాల బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.1,95,610 వరకు లభిస్తాయి. గత ఏడాదితో పోల్చితే సగటున ఒక్కో ఉద్యోగికి 4.4 శాతం అదనంగా రూ.8,289 మేర లాభాల బోనస్ లభించనుండటం విశేషం. గత ఏడాది సగటున ఒక్కో కార్మికుడి రూ.1,87,321 లాభాల బోనస్ చెల్లించడం జరిగింది. అలాగే సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మరో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఈ ఏడాది రూ.5,500 బోనస్ ను కూడా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి చరిత్రలో తొలిసారిగా 5,000 రూపాయల బోనస్ ను ప్రజా ప్రభుత్వం చెల్లించిందని పేర్కొన్నారు. తెలంగాణలో గనులన్నీ సింగరేణికి దక్కేలా చూస్తాం: !!రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు బ్లాకులు అన్ని సింగరేణి సంస్థకే చెందే విధంగా ప్రత్యేక చొరవ చూపనున్నామని, గతంలో ప్రైవేటు వ్యక్తులు వేలంపాట మార్గం ద్వారా కైవసం చేసుకున్న సత్తుపల్లి, కోయగూడెం ఓపెన్ కాస్ట్ బ్లాకులను కూడా తిరిగి సింగరేణికి అప్పగించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ప్రైవేటు సంస్థలకు ధీటుగా పనిచేయాలని, ఓపెన్ మార్కెట్లో ఇతరులు తక్కువ ధరకు బొగ్గు అమ్ముతుంటే, సింగరేణి సంస్థ కూడా తక్కువ ధరకే బొగ్గు అమ్మే స్థాయికి ఎదగాలని తెలిపారు. దేశానికి వెలుగులు ఇస్తున్న సింగరేణి సంస్థను మరింతగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష ్యం అన్నారు . !!సింగరేణి ఇతర రంగాల్లోకి విస్తరించాలి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు సింగరేణి సంస్థ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంపాటలో పాల్గొని కొత్త బ్లాకులు సాధించాలని, కీలక ఖనిజ రంగంలో బ్లాకులు చేపట్టి అభివృద్ధిలో ముందుకు పోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. సింగరేణి సంస్థ కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు నిధులు అవసరమై ఉంటాయని కాబట్టి సాధించిన నికర లాభాల్లో సుమారు 4,034 కోట్ల రూపాయలను కొత్త ప్రాజెక్టుల కోసం కేటాయించడం జరిగిందని, సింగరేణి కార్మికులు సింగరేణి అభివృద్ధికి సహకారం అందించాలని, కార్మిక సంఘాలు కూడా సహకరించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమానికి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ సింగరేణి సంస్థ ప్రజా పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల సహకారంతో ఒడిశా రాష్ట్రంలో నైని బ్లాకును సాధించిందని, కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించిందని, రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మేరకు త్వరలోనే కొత్త బొగ్గు బ్లాక్ లను వేలం పాట మార్గం ద్వారా సాధిస్తుందన్నారు. సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మరెన్నో విస్తరణ ప్రాజెక్టులు చేపట్టనున్నదన్నారు .లాభాల వాటా బోనస్ ప్రస్థానం 2000 నుండి 2 లక్షల వరకు.. 1 9 9 9 2 0 0 0 సంవత్సరంలో తొలిసారిగా సంస్థను కాపాడాలని, ఉద్యోగుల్లో పని సంస్కృతిని మెరుగు పరచాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో సింగరేణి యాజమాన్యం లాభాల వాటా బోనస్ ను ప్రకటించింది. ఆ సంవత్సరంలో వచ్చిన లాభాలు 300 కోట్లు కాగా యాజమాన్యం 10!! బోనస్ ప్రకటించింది. ఇది 30 కోట్లు మాత్రమే. నాడు సింగరేణిలో పనిచేస్తున్న 1 లక్ష 7 వేలమంది కార్మికులకు ఈ 30 కోట్లను పంచగా ఒక్కొక్కరికి రూ.2782 బోనస్ లభించింది. 20002001 లో సగటున ఒక్కో ఉద్యోగికి రూ.805 చొప్పున బోనస్ లభించింది. అప్పట్లో కార్మికుల సగటు జీతం రూ.8,500 మాత్రమే కావడం గమనార్హం. ఇప్పుడు సగటున జీతం రూ.1.7 లక్షలుగా ఉండటం విశేషం. గత ఏడాది ప్రజా ప్రభుత్వం వారు 33!! లాభాల వాటా బోనస్ ను ప్రకటించారు. మొత్తం 763 కోట్ల రూపాయలను 33!! లాభాల వాటా కింద పంపిణీ చేయగా ఒక్కొక్కరికి సగటున 1 లక్ష 87 వేల రూపాయలున బోనస్ కాగా,ఈ ఏడాది నికర లాభాలలో కేటాయించబడిన రూ.2360 కోట్ల రూపాయలలో, 34!! శాతం లాభాల వాటా బోనస్ ప్రకటించగా ఒక్కొక్కరికి సగటున రూ. 1,95,610 లు లభించనున్నాయి. 202324 ఆర్థిక సంవత్సరం చెల్లించిన లాభాల బోనస్ తో పోలిస్తే ఈసారి మంచి మెరుగుదల కనిపిస్తుంది. 202324 ఆర్థిక సంవత్సరంలో పన్నుల చెల్లింపు తర్వాత లాభాలు రూ.4701 కోట్లు కాగా 2024 25 లో ఇవి 36!! వృద్ధితో రూ.6394 కోట్లకు చేరాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణు గోపాలరావు, షబ్బీర్ అలీ, పార్లమెంటు సభ్యులు పి. బలరాం నాయక్, రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, మట్టా రాగమయి, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ రావు, గడ్డం వినోద్, దానం నాగేందర్, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహులు సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కే వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎం తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ బి వెంకన్న, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ టి. శ్రీనివాస్, జనరల్ మేనేజర్ పర్సనల్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. లాభాల బోనస్ 34 శాతం ప్రకటన చేయడం పట్ల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, ఐఎన్టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి పసునూటి రాజేందర్, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి మధుకర్ రెడ్డి హర్షం ప్రకటించారు.

## స్వచ్ఛభారత్‌తోనే సంపూర్ణ ఆరోగ్యం

*నర్మెట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

స్వచ్ఛభారత్ పారిశుధ్యం తోటిసంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని బిజెపి మండలశాఖ అధ్యక్షుడు ధరావత్ రాజునాయక్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న సేవాపక్షంలో భాగంగా నర్మెట మండలంలోని ప్రధాన కూడళ్లు, సాయిబాబా ఆలయ పరిసరాలను పార్టీ శ్రేణులతో కలిసి



సోమవారం శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 12సంవత్సరాలలో మహిళలకు 12కోట్ల మరుగుదొడ్లను నిర్వహించడంతోపాటు పలుసంక్షేమ పథకాలను పలు సంస్కరణలను అమలుచేసి ప్రపంచంలోనే నాలుగవ అతిపెద్ద దేశంగా భారత్ ఆవిర్భవించడానికి కృషి చేశారన్నారు. దేశంలో అంటురోగాలు, విషజ్వరాలు, అనేక సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పలుచర్యలు చేపట్టి టీకాలు అందించడం జరిగిందని తెలిపారు. 370ఆర్టికల్ రద్దుచేసి కాశ్మీర్ భారత్లో అంతర్భాగమేమని ప్రపంచానికి చాటి చెప్పాడని తెలిపారు. హిందువుల మనోభావాలను గౌరవించే విధంగా రామమందిరం నిర్మాణం చేపట్టడంతోపాటు రక్షణ విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టి ఆపరేషన్ సింధూర్ ద్వారా ఉగ్రవాదులను అంత మొందించడం జరిగిందన్నారు. యువతలో దేశభక్తిని రూపొందించడంతో భారత్ అసంఘటితశక్తిగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండలనాయకులు బైరగోని అంజనేయులు, రంగు మురళి, మెతుకు సిద్ధులు, రాజబోయిన జహంగీర్, ముక్కెర సంపత్, పాతూర్ నారాయణరెడ్డి, శివరాత్రి శివ, పెండ్లి శివ, శివరాత్రి రవి, తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపురసుందరీ దేవిగా అమ్మబావి శ్రీఉప్పలమ్మదేవీ అమ్మవారు

*జనగామ కల్చరల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలోని అమ్మబావి దగ్గర గల శ్రీ ఉప్పలమ్మ సహిత



శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం మొదటి రోజున బాల త్రిపుర సుందరి దేవిగా ఉప్పలమ్మ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు వారణాసి పవన్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ బయోటెక్నాలజీ సెమిస్టర్ పరీక్షలు

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, బయోటెక్నాలజీ నాలుగో సెమిస్టర్ పరీక్షలు అక్టోబర్ 8, 10, 14, 16, 23 తేదీలలో మధ్యాహ్నం రెండు గంటల నుండి 5గంటల వరకు జరుగుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు. ఈ పరీక్షలు నూతన, పాత సిలబస్ ప్రకారం జరుగుతాయని, మిగతా వివరాలు కేయూ వెబ్‌సైట్‌లో చూడగలరని, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆసిమ్ ఇక్బాల్ తెలిపారు.


– కేయూ ప్రీ పీహెచ్డీ పరీక్షలు...:

కాకతీయ యూనివర్సిటీ ప్రీ పీహెచ్‌డి పరీక్షలు అక్టోబర్ 16, 18తేదీలలో జరుగుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల తెలిపారు. అక్టోబర్ 16వ తేదీన రీసెర్చ్ మెథడాలజీ పరీక్ష, 18వ తేదీన ఎలెక్టివ్ పరీక్షలు మధ్యాహ్నం రెండు గంటల నుండి 5గంటల వరకు జరుగుతాయని, మిగతా వివరాలను కేయూ వెబ్ సైట్‌లో చూడగలరని అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఆసిమ్ ఇక్బాల్ తెలిపారు.

## బొద్దుగొండ రోడ్డుపై మరో ప్రమాదం

*గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*

మండలంలోని బొద్దుగొండ సమీపంలో అస్తవ్యస్తంగా ఉన్న జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున మరో ప్రమాదం చోటు చేసుకుంది. మహబూబాబాద్ నుండి ములుగు వైపు వెళుతున్న కారు బొద్దుగొండ సబ్‌స్టేషన్ సమీపంలో గతుకుల మయంగా ఉన్న జాతీయ



రహదారి వద్ద ప్రమాదానికి గురైంది. రోడ్డు కిందికి దూసుకుపోగా కారు ముందు భాగం ధ్వంసమైంది. అదృష్టవశాత్తు ఇందులో ప్రయాణిస్తున్న వ్యక్తులు క్షేమంగా బయటపడినట్లు తెలిసింది. మహబూబాబాద్–నర్సంపేట మధ్య ఉన్న ఈ జాతీయ రహదారిపై బొద్దుగొండ సమీపంలో రోడ్డు సరిగా లేని చోట వేగంగా వస్తున్న వాహనాలు ప్రమాదానికి గురవతున్న సంఘటనలు గతంలో పలుమార్లు జరిగాయి. అక్కడ రోడ్డును పటిష్టంగా నిర్మించి పరిస్థితిని చక్కదిద్దే దిశగా చర్యలు తీసుకోవడంలో జరుగుతున్న జాప్యం కారణంగా వాహనదారులకు ఇలాంటి ఇబ్బందులు తప్పడం లేదు. కారు ప్రమాదం సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి వాహనం నంబర్ ప్రకారం చిరునామా తెలుసుకొని సదరు వ్యక్తులతో మాట్లాడినట్లు తెలిసింది. అందులో ప్రయాణించిన వారు క్షేమంగానే ఉన్నట్లు తెలిసిందని పోలీసులు తెలిపారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

*ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో 49వ ఆవిర్భావ దినోత్సవాన్ని హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహానికి డాక్టర్ మధుపాక ఎల్లయ్య ఆధ్వర్యంలో సోమవారం పూలమాలవేసి అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మాంకాల యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అమరులైన వారి ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ హాజరై మాట్లాడుతూ 1977లో 1033/77 రిజిస్ట్రేషన్ నెంబర్‌తో ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘాన్ని దళితరత్న, ప్రజారత్న బొమ్మల్ల కట్టయ్య సెప్టెంబర్ 21వ తేదీన స్థాపించారన్నారు. అంబేద్కర్ యువజన సంఘంలో 1034 గ్రామశాఖలు, 43మండల శాఖలు వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేశారన్నారు. అనంతరం డాక్టర్ జిలకర శ్రీనివాస్, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎర్రగట్టుస్వామి, బి. రమాదేవి, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ సారంగపాణి, డాక్టర్ పోచయ్య మాట్లాడుతూ దేశానికి దిశానిర్దేశం దిక్సూచి అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలను ప్రజలలోకి తీసుకువెళ్లి ప్రజా చైతన్య కలిగించాలన్నారు. రాజ్యాంగ రక్షణ మన ధ్యేయంగా పాటుపడాలన్నారు. సంఘం నిర్మాణంలో సేవలందించి అమరులైన బొమ్మల కటయ్య, నమిండ్ల ఫ్రాన్సిస్, సింగారపు తానిష, చింత ఎల్లస్వామి, తాటికాయల లక్ష్మయ్య, గుగులోత్ బద్రునాయక్, అనిశెట్టి రజిత లకు నివాళులర్పించారు. సంఘ సేవకులు నర్సయ్య, రాజేందర్, జి. నరసయ్య, కొమురయ్య, సుదర్శన్, సురేందర్, మధు, ఎల్లయ్య, రవీందర్, ఇ.రవీందర్ అందించిన సేవలను ప్రశంసించారు. సంఘాలలో క్రియాశీలకంగా పనిచేసిన ఉత్తములకు అవార్డులు, సన్మానాలతో ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎమ్.ఎల్లయ్య, సిహెచ్ బాబు, సామేలు, బొమ్మల అంబేద్కర్, వీరన్న, మల్లయ్య, రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







## తమ్ముడి చేతిలో అన్న హతం.

*.వెంకటాపురం,ప్రభాతవా*



వెంకటాపురం మండలంలోని చిరుతపల్లి గ్రామం లో ఘోర సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాలు ప్రకారం గొంది సాంబశివరావు వయస్సు( 30) గత రెండు నెలలు గా తన తండ్రి ద్వారా సంక్రమించిన భూమి విషయం లో పట్టాలు అయినప్పటికీ తన వాటాకి వచ్చిన భూమిని అమ్ముకోవడానికి అన్న అడ్డుపడుతున్నాడనే విషయం లో గత రెండు నెలలు గా గొంది మాధవరావు కి సాంబశివరావు కి మధ్య ఘర్షణ జరుగుతోంది. ఈ ఘర్షణలో కోపోద్రిక్తుడైన ఇదే విషయం లో సాంబశివరావు సోమవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయం లో మృతుడు ఇంటి వద్ద ఉండగా గొంది సాంబశివరావు అక్కడికి వచ్చి మృతుడితో మరల భూమి విషయం లో గొడవ పడ్డాడు. ఇద్దరి మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. కోపోద్రిక్తుడు అయిన సాంబశివరావు ఇనుప గడ్డ పారతో మాధవరావు తల పైన కొట్టగా తలకు బలమైన గాయం అయి మెదడు బయటకు వచ్చి రక్త స్రావంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుని చెల్లి కోరం నిర్మల పోలీస్ స్టేషన్కి వెళ్లి పిర్యాదు ఇవ్వడం జరిగింది. తన చెల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతి రావు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## బతుకమ్మ ఆడుతూ కుప్పకూలిన మహిళ

### గుండెపోటుకు గురై మృతి

### జన్మదినం రోజే అంతిమయాత్ర

### ఎంచగూడెంలో విశాదం

*గూడూరు(కొత్తగూడ), సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*

ఎంగిలిపూల బతుకమ్మ సంబురాల పూట కొత్తగూడ మండలంలోని ఎంచగూడెం గ్రామంలో విశాదం నెలకొంది. బతుకమ్మ ఆడుతూ ఓ మహిళ గుండెపోటుతో కుప్పకూలిపోయింది. చికిత్సకై తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఆ మహిళ పుట్టినరోజునే అంత్యక్రియలు జరపడం ఆ కుటంబ సభ్యులను శోకసంద్రంలో ముంచింది. వివరాలిలా ఉన్నాయి. ఎంచగూడెం గ్రామానికి చెందిన శెట్టి మౌనిక (పల్లవి)(32) అనే మహిళ ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని ఆదివారం సాయంత్రం బతుకమ్మ ఆడుతున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఈ హఠాత్ సంఘటనతో అక్కడున్న మహిళలు అవాక్కయ్యారు. అస్వస్థతకు గురైన మౌనికను కుటుంబ సభ్యులు చికిత్సకై తరలిస్తుండగా ఆమె మృతి చెందారు. బతుకమ్మ సంబురాల ప్రారంభం రోజు పొద్దంతా ఇంట్లో పిల్లలతో కలిసి ఆనందంగా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చిన మౌనిక ఆరోజు సాయంత్రం తోటి మహిళలతో కలిసి గ్రామంలోని ఆలయ ప్రాంగణంలోకి బతుకమ్మతో వెళ్లింది. అక్కడ బతుకమ్మ ఆడుతున్న వారితో తాను కూడా జతకలిసింది. బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యం చేస్తు బతుకమ్మల చుట్టూ తిరుగుతున్న సమయంలో మౌనిక ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. పండుగ పూట ఆనందంతో బతుకమ్మ ఆడేందుకు వెళ్లిన ఆమె ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. బంధు మిత్రులు, గ్రామస్తుల కన్నీటి వీడ్కోలు మధ్య సోమవారం ఆమె అంత్య క్రియలు నిర్వహించారు. ఆరోజు మౌనిక పుట్టినరోజు కూడా కావడంతో కుటుంబ సభ్యుల రోదనకు అంతులేకుండా పోయింది. భర్త పరుశురాం పాత్రికేయుడిగా పని చేస్తుండగా జిల్లాకు చెందిన జర్నలిస్టు యూనియన్ల నాయకులు మౌనిక మృతదేహాన్ని సందర్శించి తమ సంతాపాన్ని ప్రకటించి నివాళులర్పించారు. టియుడబ్ల్యుజె(ఐజెయు), జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతనూరి శ్రీనివాస్, గాడిపెల్లి శ్రీహరి, మండల అధ్యక్షుడు సల్మాన్, టిడబ్ల్యుజెఎ జిల్లా అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్‌నాయక్‌లతో పాటు స్థానిక జర్నలిస్టులు పలువురు మౌనికపల్లవికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.




# అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-మార్కెట్ కమిటీ చైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య**

**-పోషణ లోపం భారిన పడకుండా పోషణ మాస కార్యక్రమాలు**

**-మహదేవపూర్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి**

**-రేగులగూడెం జీపిలో పోషణ మాసం కార్యక్రమం**

**కాటారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

పోషణ లోపం భారిన పడకుండా చర్యలు చేపట్టాలని కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య తెలిపారు. సోమవారం కాటారం మండలంలోని రేగులగూడెం జీపిలో పోషణ మాసం కార్యక్రమాన్ని సూపర్‌వైజర్ వీణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాటారం మార్కెట్ కమిటీ




ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, మహదేవపూర్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గర్భిణీలు, బలింతలు, చిన్నారులు, కిశోర బాలికలు పోషణ లోపం భారిన పడకుండా ప్రతి అంగన్‌వాడీలో అవగాహన సదస్సులు, పోషణ మాసం కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆకుకూరలు, కూరగాయులు, పండ్లు, పాలు వంటి పోషకాహారం తీసుకోవాలన్నారు. వాటి ద్వారా ప్రోటీన్‌లు, విటమిన్స్, మినరల్స్ వంటి పోషకాలు శరీరానికి అందుతాయన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో పెరటి తోటలు పెంచుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలి పల్లెటూర్లలోనే ఉంటుందని వివరించారు. కిశోర బాలికలు రక్తహీనతతో బాధపడకుండా పల్లిపట్టీలు ఇస్తున్నామని, 0నుండి 5సంవత్సరాల పిల్లలకు ప్రతి నెల బరువులు, ఎతుతన చూసి వారి పోషణ స్థాయిని గుర్తించి వారికి బాలామృతం ఇస్తున్నామని తెలిపారు. అదేవిధంగా 1000రోజుల ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య మాట్లాడుతూ..అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గర్భిణీ ధశలో మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యమన్నారు. వారి స్వంత అనుభవాలను తల్లులతో పంచుకున్నారు. మంచి పోషకాహారం తీసుకోవడం వల్లనే మంచి ఆరోగ్యకరమైన బాబుకు జన్మనిచ్చానని తెలిపారు. అందరూ మంచి ఆహారపు అలవాట్లు చేసుకోవాలని వివరించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు, ప్రతిజ్ఞ చేపించిన అనంతరం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. సమావేశంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వీణ, అంగన్‌వాడీ టీచర్లు కమలాదేవి, అన్నపూర్ణ, శ్రీలత, ప్రమీల, దివ్య, రోజా, ఏఎన్‌ఎం రజిత, ఆశావర్కర్‌లు, ఆయాలు, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## యూరియ పంపిణీలో లింకులు పెడితే చర్యలు తప్పవు

**-కాటారం మండల వ్యవసాయ అధికారిణీ పూర్ణిమ**

**-మండలంలో యూరియ కొరత లేదు**

**-అందుబాటులో యూరియ నిలువలు**

**కాటారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



కాటారం మండలంలో రైతులకు అందుబాటులో యూరియ నిల్వలు కలవని, యూరియ కొరత లేదని కాటారం మండల వ్యవసాయ అధికారిణీ పూర్ణిమ తెలిపారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి పిఏసిఎస్‌లో 770బస్తాలు, డిసిఎంఎస్ గంగారం-2లో 220బస్తాలు అదేవిధంగా ప్రైవేటు డీలర్లకు గాను 440బస్తాలు(క్రాంతి కుమార్, అన్నపూర్ణ, రాజరాజేశ్వరి) రావడం జరిగిందని తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి బాబురావు గారెపల్లి పిఏసిఎస్‌ను సందర్శించి యూరియ పంపిణీని పరిశీలించారు. అదేవిధంగా మండల వ్యవసాయాధికారిణీ పూర్ణిమ ప్రైవేటు షాపులను సందర్శించి యూరియ పంపిణీలో భాగంగా అధిక ధరలకు విక్రయించిన, వివిధ వేరే పురుగు మందులకు లింకుల పెట్టిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏఈఓ రాజన్న, అంబికా ఫర్టిలైజర్ షాప్ యజమాని, అన్నపూర్ణ , అగ్రిమాల్, క్రాంతికుమార్ షాపు యజమానులు పాల్గొన్నారు.

## ఎస్‌టీయు యూనియన్‌కు ఎలాంటి సంబంధం లేదు

**కాటారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

ఈ నెల 17న కాటారం మండల విద్యాధికారిణీపై 'నియంతల ప్రవర్తిస్తున్న విద్యాధికారిణీ' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఎస్‌టీయు రాష్ట్రోపాధ్యాయ సంఘంకు ఎలాంటి సంబంధం లేదని దామెరకుంట ఎస్సీకాలనీ ఎంపిపిఎస్ ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం హట్కార్ రమేష్ నాయక్, ఒడిపిలవంచ ఎంపిపిఎస్ ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం పీర్ల మోహన్ రావు, మద్దులపల్లి ఎంపిపిఎస్ ఎస్‌జిటీ ఆర్.వేణు గోపాల్, టిఆర్‌టిఎఫ్ కాటారం మండల అధ్యక్షులు ఎం.పరంసింగ్ సోమవారం ప్రకటనలో ఆరోపించారు. అట్టి కథనాన్ని ఎస్‌టీయు సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ధన్వాడ డిఎస్‌బి టీంకు టీషర్ట్‌ల అందజేత

**కాటారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

కాటారం గ్రామంలో జిపిఎల్-2 సీజన్‌లో భాగంగా ధన్వాడ డిఎస్‌బి టీంకు కాంగ్రెస్ నాయకులు భూపెల్లి రాజు సోమవారం టీషర్ట్‌లను అందజేశారు. క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.



## క్రికెట్ జట్టుకు టీషర్ట్‌ల అందజేత

**కాటారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలో జిపిఎల్-2 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా జట్టులో పాల్గొనే స్వయంకృషి ఎలవెన్ జట్టు సభ్యులకు యూత్ కాంగ్రెస్ నాయకులు కడారి విక్రమ్ టీషర్ట్‌లను స్పాన్సర్ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా కడారి విక్రమ్ మాట్లాడుతూ..క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, అలాగే క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వం మెరుగు పడతాయని అన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లకు విక్రమ్ శుభాకాంక్షలు తెలుపుతూ గెలుపు కోసం ఆడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్వయంకృషి ఎలవెన్ జట్టు కెప్టెన్ కొట్టె సతీష్, ఆత్మకూరి కుమార్ యాదవ్, నిజాం, పున్నం సుమన్, వినయ్ రావు, ప్రవీణ్, వేదాంత్, జుబెర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఐలను సన్మానించిన నాగులమ్మ ప్రెస్ క్లబ్

**మల్హర్‌రావు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



మండలంలో నూతనంగా ఏర్పడిన నాగులమ్మ ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ-2 రాజన్ కుమార్‌లను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాగులమ్మ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు వీరమనేని సంపత్ రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బుర్ర సుధాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, ఉపాధ్యక్షులు రాగం కుమార్, జాయింట్ సెక్రటరీ మడుగురి నాగరాజు, కోశాధికారి జల్లారపు ప్రసాద్, ప్రెస్ క్లబ్ సభ్యులు చొప్పరి రాజయ్య, చొప్పరి రాజు, లింగన్నపేట శ్రీనాథ్, చింధం భాస్కర్ పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

**-50లీటర్ల నాటు సార స్వాధీనం**

**-8కేసుల నమోదు..ఆరుగురి నిందితుల అరెస్ట్**

**మహాముత్తారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



గుడుంబా నిర్మూలన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ బి.అంజన్ రావు, వరంగల్ డివిజన్ శ్రీనివాస్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ వరంగల్ టీమ్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్, భూపాలపల్లి టిమ్,ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ కాటారం సంయుక్తంగా మహాముత్తారం మండలంలోని రెడ్డి పల్లి, కనుకునూర్, సింగంపల్లి గ్రామాలలో నాటు సారాయి తయారీ స్థావరాలపై దాడులు నిర్వహించి 8కేసులు నమోదు చేసి, 6గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. 50 లీటర్ల నాటుసారా స్వాధీన పరుచుకొని 2400లీటర్ల చక్కర పానకంను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. తదుపరి నాటుసారాయి వల్ల ప్రజలకు జరుగు నష్టం గురించి, ఒక అవగాహన కార్యక్రమం చేపట్టటం జరిగిందని తెలిపారు. ఎవరైనా నాటు సారాయిని, తయారు చేసిన, రవాణా చేసిన, కలిగి ఉన్న, అమ్మిన చట్ట రీత్యా చర్యలు వుంటాయని సూచించారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాటారం ఇంచార్జి ఇన్స్‌పెక్టర్ కిష్టయ్య బాదావత్, భూపాలిలన డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ ఎస్.రాజ సమ్మయ్య, వరంగల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏసి సబ్ ఇన్స్‌పెక్టర్ ఎన్.రజిత, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్‌లు ఆర్.రాంచందర్, శ్రీకాంత్, కానిస్టేబుల్‌లు వెంకట రాజు, కోటేశ్వర్, వీర స్వామి, విమల, రాజు, సునిల్, దయానా తదితరులు ఉన్నారు.

## అక్రమంగా యూరియ తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**మహదేవపూర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

అక్రమంగా ట్రాక్టర్‌లో యూరియ తరలిస్తుండగా సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో పట్టుకున్నట్లు మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ తెలిపారు. ఆగ్రోస్ మహదేవపూర్-2 నందు రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్‌ను ఆపి డాక్యుమెంట్లు తనిఖీ చేయగా ఎలాంటి డాక్యుమెంట్లు చూపించలేదని తెలిపారు. దీంతో ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

**-రాజపల్లిలో సొమ్మసిల్లిన మహిళ రైతు**

**-నర్సంపేటలో రైతుల పైకి దూసుకొచ్చిన ఎద్దు**

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

యూరియా కోసం రైతుల ఇబ్బందులు రోజు రోజుకు పెరుగుతున్నాయే తప్పా యూరియా మాత్రం దొరకడం లేదు, దీంతో రైతులు తమ పంటలను రక్షించుకోవడం కోసం ప్రతి రోజు యూరియా కోసం వెంపర్లాడుతూనే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి సరఫరా అవుతున్న యూరియా వారానికి, పదిరోజులకోసారి చాలి చాలని బస్తాలు రావటంతో రైతులు యూరియా కోసం తెల్లవార్లు విక్రయ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తూనే ఉన్నారు. సోమవారం నర్సంపేట డివిజన్‌లోని పలు సొసైటిలలో యూరియా ఇస్తారనే సమాచారంతో రైతులు అర్ధరాత్రి నుంచే ఆయా సెంటర్ల వద్దకు పోయి క్యూలు కట్టారు. మండలంలోని రాజపల్లి సొసైటి సెంటర్ వద్ద యూరియా ఇస్తున్నారనే సమాచారం మేరకు పక్కనే ఉన్న ముగ్ధుంపురం



గ్రామానికి చెందిన హనుమకొండ అనూష అనే మహిళా రైతు తెల్లవారు జాము మూడు గంటలకే క్యూలో నిలబడి సొమ్మసిల్లి క్రిందపడి పోయింది. దీంతో తోటి రైతులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. అదేవిధంగా పట్టణంలోని సొసైటి ఆవరణంలో యూరియా కోసం రైతులు బారులు తీరగా ఉదయం ఏడు గంటల ప్రాంతంలో ఒక ఎద్దు గేటు నుంచి అకస్మాత్తుగా పరుగెత్తుతూ రైతులపైకి దూసుకెళ్లింది. దీంతో క్యూలో ఉన్న రైతులతో పాటు అక్కడికి బందోబస్తు కోసం వచ్చిన పోలీసులు సైతం బెంబేలెత్తి పరుగులు తీశారు. ఇలా యూరియా కోసం రైతులు పడరాని పాట్లు పడుతూ ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్న సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉంటే వచ్చిన కొద్ది పాటి యూరియాను రైతులకు పంచడం కోసం వ్యవసాయశాఖ అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యూరియా వస్తుందనే సమాచారం తెలియడంతో ముందస్తు టోకెన్లు ఇస్తూ అనంతరం బస్తాలు పంపిణి చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరియా పిచికారి చేయాలనే నిబంధన పెట్టడంతో యూరియా వేస్తేనే పంట చేతికి వస్తుందనే భావనతో రైతులు ప్రతి రోజు తిప్పలు పడుతూనే ఉన్నారు. ఇప్పటికైనా రైతుల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని సరఫరా యూరియాను సరఫరా చేస్తేనే రైతులకు యూరియా తిప్పలు తప్పుతాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సిబిఎస్ఈ బోధన ఉపాధ్యాయులకు శిక్షణ

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని లక్నేపల్లిలోని బాలాజీ టెక్నో స్కూల్లో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో సీబీఎస్ఈ బోధించే అధ్యాపకులకు విద్యా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు రెండు రోజులపాటు కాంపిటెన్సీ బేసిడ్ అసెస్మెంట్ ప్రోగ్రాం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమాజంలో గురువులది గురుతర బాధ్యత అని విద్యార్థులలో మానవతా విలువలను నేర్పటమే కాకుండా విషయపరిజ్ఞానంతో పాటు దేశభక్తి క్రమశిక్షణ అలవర్చే విధంగా నిరంతర దృష్టి పెట్టడం మూలంగా శక్తివంతమైన దేశ నిర్మాణం జరుగుతుందని వారు గుర్తు చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి విద్యాబోధన, ప్రశ్నల తయారీ, మూల్యాంకనం, సృజనాత్మకత ,విషయ సంపన్నత, పోర్టు పోలియో మొదలైన విద్యా పద్ధతులపై మార్గదర్శనం చేశారు. ఇట్టి శిక్షణా తరగతులకు రిసోర్స్ పర్సన్ కేంద్రీయ విద్యాలయ రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ పీ.వీ సాయి రంగారావు, పార్థసారథి, ఎన్ ఈ పి 2020 అంశాలపై విద్యాసామర్థ్యాలపై శిక్షణ ఇచ్చారు. ఇందులో 84 మంది సీబీఎస్ఈ బోధించే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన రైతు బిడ్డ

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



గురిజాల గ్రామానికి చెందిన రైతు,మాజీ హై స్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ కొమ్ము రవి రజిత దంపతుల కూతురు కొమ్ము దీక్షిత ఎంబీబీఎస్ సీటు సంపాదించారు. సోమవారం హైదారాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో అడ్మిషన్ పొందారు.పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో తల్లిదండ్రుల ప్రొత్సాహంతో భవిష్యత్‌లో డాక్టర్ అయి పేదలకు వైద్య సేవ చేస్తానని దీక్షిత తెలిపారు. గురిజాల గ్రామం నుండి ఎంబీబీఎస్ సీటు సాధించిన దీక్షిత కు గ్రామస్తులు శుభాకంక్షలు తెలిపారు.

## పిడుగుపాటుకు యువకుడు మృతి

దుగ్గొండి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



పిడుగుపాటుతో యువకుడు మృతి చెందిన సంఘటన వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం ముస్కు చంద్రయ్య పల్లె గ్రామంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం. చంద్రాయపల్లె గ్రామానికి చెందిన మొద్దు రాఘవులు కవిత దంపతుల ఏకైక కుమారుడు తరుణ్ రాకేష్(25) అను యువకుడు తమకు ఉన్నటువంటి వ్యవసాయ భూమిలో పనులు పూర్తి చేసి సాయంత్రం వేళ తిరిగి ఇంటికి వస్తున్న తరుణంలో సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో భారీ వర్షం తో పాటు పిడుగు పడటంతో ఆ పిడుగుపాటుకు యువకుడు అక్కడికక్కడే కుప్పకూలిపోయి మృతి చెందినట్లు సమీప రైతులు తెలిపారు యువకుడు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు.

## బీరప్ప దేవాలయంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

దుగ్గొండి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని గిర్నిబావి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవస్థానం ఆవరణంలో దుర్గామాత ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మొదటి రోజు శైలపుత్రి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా బస్తాల పంపిణీలో అవకతవకలు

నెక్కొండ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని నాగారం గ్రామంలోని రైతు వేదికకు సోమవారం యూరియా బస్తాలు వచ్చాయి. ఈ బస్తాలను ఎరువుల పంపిణీ కోసం రైతు వేదికలో ఉంచారు. కానీ, వ్యవసాయ అధికారి (ఏవో) నాగరాజు అందులోంచి ఒక 10 యూరియా బస్తాలను ఆటోలో తరలించడానికి ప్రయత్నించగా, అక్కడే ఉన్న రైతులు గమనించి అడ్డుకున్నారు. రైతులు ఏవో నాగరాజుపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.అక్రమంగా తరలిస్తున్న యూరియా ఏవో నాగరాజు యూరియా బస్తాలను అక్రమంగా వేరే రైతులకు తరలిస్తున్నారని రైతులు ఆరోపించారు. ఈ విషయంపై రైతులు, ఏవో మధ్య గొడవ పెద్దదవ్వడంతో పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఏవో నాగరాజును రైతు వేదికలో ఉన్న ఒక గదిలోకి పంపించి, తలుపులు మూసుకున్నారు. గదిలో నుండి బయటకు రానివ్వలేదు. యూరియాను పక్కదారి పట్టించడం సరైనది కాదని రైతులు ఏవోపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి, తక్షణమే ఏవో నాగరాజుపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా పోషణ మాసోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి అంగన్‌వాడి కేంద్రంలో సోమవారం పోషణ మాసోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడి కేంద్రంలో ఇందుకు సంబంధించిన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషణ యొక్క ప్రాధాన్యతను మహిళలకు వివరించారు. చిరుధాన్యాల్లో అనేక పోషకాలు ఉంటాయని ఆ కూరల్లో ఐరన్, కాలిష్యం లభిస్తుందన్నారు. ముఖ్యంగా బాలింతలు గర్భినీ స్త్రీలు పోషకాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఏఎన్ఎం రమాదేవి, అంగన్‌వాడి టీచర్లు విజయలక్ష్మి, రజిత, ఆయాలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉత్తరా నక్షత్రంలో అయ్యప్ప పడిపూజ మహోత్సవం

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



స్థానిక నర్సంపేట పట్టణంలోని సోమవారం శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం సేవా చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప మూలవిరాట్టు పంచలోహ విగ్రహాలకి ఉత్తరా నక్షత్రం జన్మదిన వేడుక అభిషేకాల తో పడిపూజ మహోత్సవం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు సైఫా సురేష్ మాట్లాడుతూ ఉత్తరా నక్షత్ర పడిపూజ ప్రాంగణంలో భక్తుల వసతిలో భాగంగాఫ్లోరింగ్ గ్రానైట్ ఆలయానికి బహుకరించిన భక్తుడు నూకల స్రవంతి సురేష్ వీరి కుటుంబ సభ్యులు అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహానికి పడిపూజ లో పాల్గొని పంచామృతం తేనె పాలు పెరుగు చక్కెర కుంకుమ చందనం విభూది లచే అభిషేక అలంకరణలు చేయగా ప్రతినెట్టడంబడిపై చేతులు వెలిగిస్తూ స్వామివారికి నైవేద్యం సమర్పించగా భక్తులు మహా అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డ రవీందర్, కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, మాదారపు చంద్రశేఖరం గుప్త, శ్రీరాం ఈశ్వరయ్య, ఇరుకుల్ల వీరలింగం, భూపతి లక్ష్మీ మ్మనారాయణ, శింగిరికొండ వేణుగోపాల్, నూకల కొమురమ్మ, మణిదీప్, సిద్ధార్థ, రవీందర్, సునీత, అభిరామ్, వశీకర్, పాలకుర్తి శ్రీనివాస్, మిడిదొడ్డి బాబురావు, దొడ్డ వేణు, మల్యాల రాజు, శ్రీరామ్ కిరణ్, మల్యాల ప్రవీణ్, మాలే రవి, గానా గాయకులు కళ్యాణ రాముడు బృందం గురుస్వాములు దేవాలయ అర్చకులు గుమస్తా దేశి రాము తదితరులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## లారీ డీకొని వ్యక్తి మృతి

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవవార్త



లారీ డీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మహేశ్వరం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి చెందిన పాయిరాల శంకర్ (43)అనే యువకుడు మహేశ్వరంలో ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్గా విధులు నిర్వహించుకొని తన సొంత గ్రామమైన మహేశ్వరానికి ద్విచక్రవాహనంపై వెళుతుండగా మార్గం మధ్యలో విశ్వేశ్వర రైస్ మిల్ దగ్గర ఆగి ఉన్న లారీని ఢీకొని మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీంతో గ్రామంలో విశాదఛాయలు అలుముకున్నాయి.

# వనదేవతల సాక్షిగా ముఖ్యమంత్రి ములుగు జిల్లాకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్

**బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి మాజీ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగ జ్యోతి**



**ములుగు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** వనదేవతల సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు జిల్లాకు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. ములుగు నియోజక వర్గానికి గత ప్రభుత్వంలో తెచ్చిన నిధులు మాత్రమే కాంగ్రెస్ పార్టీ పనులు ప్రారంభించి మేమే చేశామని గొప్పలు చెప్పుకోవడం తప్ప అభివృద్ధి ఎక్కడ కనబడడం లేదని బడే నాగ జ్యోతి ఆరోపించారు. రైతులకు అవసరమైన ఎరువులను సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, జిల్లా లో సరిపడా యూరియా లేదంటూ వ్యవసాయ శాఖ బాహటంగానే ఒప్పుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి పరాకాష్టగా నిలిచిందని .అటు కేంద్ర లో బీజేపీ, ఇటు రాష్ట్ర లో కాంగ్రెస్ సర్కార్ వైఫల్యంతో తెలంగాణలో అన్నదాతలకు కష్టాలు మొదలయ్యాయి తెలిపారు . జిల్లాలో వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని రైతులు కోరిన కూడా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమైన విషయం. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు స్పందించి వెంటనే నిధులు మంజూరు చేయాలని ఆమె ప్రభు త్వాన్ని కోరారు. అర్హులకు, నిజమైన పేదలకు ఇల్లు రావాలని మాట్లాడినందుకు కాంగ్రెస్ సర్కారు చుక్క రమేష్ మీద కక్షగట్టి ప్రాణాలు తీసుకుందని మండిపడ్డారు. ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా మంజూరు పత్రాలు ఇప్పిస్తూ వారు ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేసి దోపిడి చేస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలోనే అక్రమాలు బయటపెట్టిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పైన మంత్రి మనుషులు కాంగ్రెస్ గుండాలు దాడి చేశారని అన్నారు. కేవలం ములుగు లోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలు పెచ్చు మీరిపోతున్నాయని ఆరోపించారు. పేదల నుంచి అడ్డగోలుగా దండుకుంటున్నారని, లేకపోతే ఇల్లు ఇచ్చేది లేదని బెదిరిస్తున్నారని, పట్టాలు ఇచ్చిన తర్వాత కూడా రద్దు చేయిస్తున్నారని వివరించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు, రూ. 50 వేల నుండి లక్ష రూపాయలు లంచం ఇచ్చే వాళ్లకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు. మేడారంలో పరిసర ప్రాంతాలలో భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని ధర్నా రాస్తారోకోలు చేస్తున్న కూడా ప్రభుత్వం స్పందించడం లేదని ఆమె అన్నారు. అదేవిధంగా అడవిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఆదివాసు గుడిసెలను కాంగ్రెస్ ప్రభుత్వం లో ఫారెస్ట్ అధికారులు పోలీసులను పెట్టి గుడిసెలను కూలగొట్టడం దురదృష్టకరమైన విషయమని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ఇచ్చిన విధంగా 6 గ్యారంటీలు ప్రభుత్వం విస్మరించిందని ఆమె తెలిపారు. మహిళలకు ఇస్తున్న 2500 రూపాయలు ఏమయ్యాయి అని ప్రజలు నిలదీస్తున్నారని ఆ ప్రభుత్వం పై మండిపడ్డారు. పెళ్లయిన ఆడపిల్లలకు ఇస్తానన్న తులం బంగారం ఏమైందని, వృద్ధులకు ఇస్తానన్న 4000 రూపాయలు ఏమయ్యాయి అని, వికలాంగులకు వేస్తానన్న 6000 రూపాయలు ఏమయ్యాయి అని ప్రభుత్వాన్ని నిలదీశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ములుగు జిల్లాకు మెడికల్ కాలేజ్ తో పాటు కలెక్టరేట్ భవనాలు, ఏటూర్ నాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, మల్లంపల్లి మండలం, తండాలను పంచాయితీలు, గ్రామ గ్రామాన సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, ట్రాక్టర్లు, గ్రామపంచాయతీలకు భవనాలు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, 24 గంటల కరెంటు ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనిని ఆమె కొనియాడారు.

# ములుగు వార్త

## వార్త ఎఫెక్ట్

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**



సోమవారం ప్రభాతవార్త దినపత్రికలో ప్రచురితమైన "సీఎం రాకతో అయిన రహదారులకు మహర్దశ పట్టేనా" అనే కథనానికి సంబంధిత శాఖ అధికారులలో చలనం వచ్చింది. ఈ క్రమంలో ఐటీడీఏ పరిసర ప్రాంతాలలో ధ్వంసమైన ప్రధాన రహదారి తాత్కాలిక మరమత్తు పనులను వేగవంతం చేశారు.

## బతుకమ్మ చీరలు ప్రతి ఒక్కరికి అందించాలి

**ఎమ్మార్పీఎస్ టీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య**



**ములుగు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :**బతుకమ్మ చీరలు ప్రతి ఒక్కరికి అందించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం భద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత మొట్టమొదటి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రతి ఆడబిడ్డకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కానీ తెలంగాణ లో మూడో సారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు అందుతున్నటువంటి సంక్షేమ పథకాలు అందించకపోవడం పట్ల ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు.

# ములుగు జిల్లాలో ఉన్న సమస్యలపై స్పష్టమైన విధానం ప్రకటించాకే మేడారం పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావాలి



**ములుగు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని సమ్మక్క సారలమ్మ మేడారం పనుల సమీక్ష సమావేశానికి వస్తున్న రేవంత్ రెడ్డి పలు విషయాలపై స్పష్టత ఇచ్చాకే ములుగు జిల్లాలో అడుగు పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్ డిమాండ్ చేశారు.మేడారం జాతర సందర్భంగా మేడారం జాతరకు సమీపంలో ఉన్న ఐదు గ్రామపంచాయతీలో ఉన్నటువంటి రైతులు దాదాపు 2000 ఎకరాల్లో పంట నష్టం పోతున్నారని వారికి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని కోగిల మహేష్ డిమాండ్ చేశారు. అలాగే ములుగు జిల్లా కేంద్రంలో ప్రకటనలకే తప్ప పనులకు నోచుకోని శ్రీ సమ్మక్క సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ పనులు ఎప్పుడు ప్రారంభిస్తారో ములుగు జిల్లా ప్రజలకు చెప్పాలని మహేష్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా ములుగు జిల్లాలో ఉన్న అసైన్డ్ భూములకు, పోడు భూములకు యాజమాన్య హక్కులు ఎప్పుడు కల్పిస్తారో ములుగు జిల్లా ఎస్సీ ఎస్టీ బిడ్డలకు తెలపాలని కోగిల మహేష్ డిమాండ్ చేశారు. అలాగే ఏదేచ్ఛగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రాణాలు కోల్పోతున్న బిడ్డల కుటుంబాలను ఆదుకునే విధంగా పరిహారం అందించాలని అలాగే స్పష్టమైన నిర్దిష్టమైన సమయంలో ఇసుక నడుపుకునే విధంగా దళారీ వ్యవస్థను రూపుమాపే విధంగా చొరవ తీసుకోవాలని కోగిల మహేష్ డిమాండ్ చేశారు. ఈ విషయాలపై స్పష్టత ఇవ్వకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు రావడం సరికాదన్నారు. అలాగే మేడారం జాతర పనులలో పోయిన సంవత్సరం నాణ్యత లోపించిన విధానాన్ని గుర్తించి ఇప్పుడు చేపట్టబోయే పనులలో కచ్చితంగా నాణ్యత పాటించే విధంగా అధికారులకు ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

## బతుకమ్మ పండుగకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలి

**బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న**



**ములుగు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** బతుకమ్మ పండుగ సమీపిస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి పంచాయతీలను నడిపిస్తున్న తరుణంలో, పండుగ ఏర్పాట్ల కోసం మరోసారి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. గత పది సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోంది. తెలంగాణ సాంస్కృతిక గౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగకు నిధులు కేటాయించకపోవడం దారుణం. జిల్లాలోని చాలా గ్రామాలలో వీధి దీపాలు వెలగక, అంధకారంలో బతుకమ్మ పండుగను జరుపుకోవాల్సి వచ్చిన పరిస్థితి నెలకొన్నట్లు ఆయన తెలిపారు. అందువల్ల, తక్షణమే పండుగ ఏర్పాట్లకు అవసరమైన నిధులు విడుదల చేసి, గ్రామాల ప్రజలకు బతుకమ్మ పండుగకు విద్యుత్ వెలుగులు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మాజీ డీఎస్పి నళిని ని ప్రభుత్వం ఆదుకోవాలి

**ఉద్యమకారుల సంఘం జిల్లా నాయకులు చంటి భద్రయ్య, బిక్షపతి**

**ములుగు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారులు , మాజీ డీఎస్పి నళినిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాన ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు మురహరి. భిక్షపతి .ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య లు సోమవారం ములుగులో విలేకరులతో మాట్లాడుతూ కోరారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయం లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమానికి ఊపిరి పోసిన నళిని ఆరోగ్యం పట్ల ప్రభుత్వం, ప్రతిపక్షం నిర్లక్ష్యం వహించడం విచారకరమని అన్నారు. వెంటనే ఆమెఆరోగ్య సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని అన్నారు. ఈ రాష్ట్రంలో ఉద్యమకారుల దయనీయ పరిస్థితి కి కారణం ఎవరని ప్రశ్నించారు. తెలంగాణ తెచ్చామని ఒకరు, ఇచ్చామని ఒకరు చెప్పుకోవడమే తప్ప ఉద్యమకారులకు ఒరగబెట్టింది ఏమి లేదని ఇప్పటికైనా రెండు పార్టీ లు తమకు పదవులు తెచ్చి పెట్టిన ఉద్యమకారుల పై దృష్టి పెట్టి వారికి సమున్నతమైన గౌరవం ఇవ్వాలని అన్నారు. నళిని లాంటి వాళ్లే ఇంతటి క్షోభ అనుభవిస్తుంటే ప్రభుత్వం ఎలా పరిపాలన కొనసాగిస్తారని, మానవత్వం అనేదే లేకుండా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడు కేటీఆర్ కూడా వెంటనే నళినిని కలిసి ఆమె బాగోగులు చూడాలని ఉద్యమ పార్టీగా బాధ్యత తీసు కోవాలని డిమాండ్ చేశారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

**ములుగు జిల్లా సర్పంచుల పోరం డిమాండ్**



**ములుగు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ములుగు జిల్లా పర్యటనలో భాగంగా మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల దర్శనకి వస్తున్న ముఖ్యమంత్రి జిల్లా సర్పంచుల ఫోరం తరుపున పర్యటనను అడ్డుకుంటాం. గత మూడు సంవత్సరాల నుండి జిల్లా పంచాయతీ అధికారులు, కలెక్టర్ లు గాను సర్పంచుల చేత వెట్టి చాకిరి చేయించి పనులు చేపట్టించారు. పారిశుద్ధ్య, సైడ్ డ్రైనేజ్, సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు మొదలగు వంటి పనులు అధికారులు సర్పంచుల మెడల మీద కత్తి పెట్టి పని చేయించారు. అట్టి వాటికి డబ్బులు బిల్లులు అడుగుతే జిల్లా అధికారులు ప్రభుత్వం నుండి నిధులు రావడం లేదు అని అధికారులు చేతులు ఎత్తేస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటన ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీరాజ్ మంత్రి సీతక్క ఇతర మంత్రులను జిల్లా సర్పంచుల ఫోరం తరపున ముఖ్యమంత్రి ని అడ్డుకుంటామనీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ తెలిపారు.

# పసర రాంపూర్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, ప్రారంభం



**గోవిందరావుపేట ప్రభాతవార్త**

పసర రామాలయం రాంపూర్ లలో, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఉదయం నుండి నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. రామాలయ ఉత్సవ కమిటీ, ఆధ్వర్యంలో పసర రామాలయంలో, ప్రతిష్టించిన దుర్గామాత మొదటి రోజు సోమవారం నాడు బాల త్రిపుర సుందరీ దేవి అలంకరణలో అలంకరించి పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు డింగిరి రంగాచార్యులు, సునీల్, హరీష్ ల ఆధ్వర్యంలో అమ్మవారి సన్నిధిలో పుణ్యాహ వచనం, నవగ్రహ పూజలను హోమ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులను ఉద్దేశించి ఆలయ ప్రధాన అర్చకులు డింగిరి రంగాచార్యులు మాట్లాడుతూ, మొదటిరోజు దుర్గాదేవిని శైలాపుత్రి రూపంలో పూజిస్తామని, శైలి పుత్రి బలం, స్వేచ్ఛ ట,ఆధ్యాత్మికవృద్ధికి ప్రతీక అని, తొమ్మిది రోజులపాటు తొమ్మిది రూపా లలో పూజలు నిర్వహిస్తామన్నారు. అమ్మ వారు ఎద్దు మీద కూర్చొని ఎడమ చేతిలో పుష్పం కుడి చేతిలో త్రిశూలాన్ని పట్టుకుంటుందని బ్రహ్మ,శివుడు, విష్ణుమూర్తి అన్ని దివ్య శక్తులు శైలాపూత్రీ కీ ఉంటాయని అన్నారు. అదేవిధంగా చంద్ర దోషం ఉన్నవాళ్లు మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న వాళ్ల, శైలాపుత్రిని ఆదరించడం వలన దోషాలు తొలగిపోతాయని, ఆయన భక్తులతోఅన్నారు. నవరాత్రులు మొదటి రోజు భక్తులు నైవేద్యం సాంప్రదాయంగా బద్దంగా పాలు స్వచ్ఛమైన నెయ్యితో చేసిన తీపి వంటకాలు అమ్మవారికి సమర్పించి ఆశీర్వాదం తీసుకున్నారని, అమ్మ వారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించడం వలన కుటుంబం మీద దుర్గాదేవి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని డింగిరి రంగాచార్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతిరోజు అమ్మవారి సన్నిధిలో హోమాన్ని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని రామాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ముద్దబోయిన రాము, బూర సురేందర్ గౌడ్, దిడ్డి మోహన్ రావు,సంసుత్ రాజు నాయక్, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, బూర వేణు గౌడ్, మల్లికార్జున్ గౌడ్, శోభన్ గౌడ్, బండి మణికంఠ, బైరి అభిలాష్, చామత్తపు రమేష్, ఏ కుల ధనుంజయ,దేపక కృష్ణ, యనమద్దినేని శ్రీనివాస్,డాక్టర్ కుమార స్వామి, బచ్చు శ్రీనివాస్, గండు రాంబాబు, భక్తులు పాల్గొన్నారు. రాంపూర్ 11వ వార్డులో" స్వర్ణ కు చలాంకృతాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం రాంపూర్ శ్రీ లక్ష్మీ ్మ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల ఉత్సవాల భాగంగా మొదటిరోజు సోమవారం నాడు స్వర్ణకచలంకృతాదేవిఅలంకరణలో అలంకరించి పూజలు చేశారు. ప్రధాన అర్చకులు డింగిరి సునీల్, అజిత్ లచే రాంపూర్ 11 వార్డులో, అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సామ ఆయిల్ రెడ్డి రవణమ్మ దంపతులు, యస వీరారెడ్డి, ఇది నూరి వెంకటపాపిరెడ్డి దంపతులు,కడారి సమ్మిరెడ్డి దంపతులు, వెంకట్ రెడ్డి దంపతులు , కడారి మల్లారెడ్డి దంపతులు,బైరి మహేందర్ రెడ్డి దంపతులు, బద్దం జనార్దన్ రెడ్డి, పగిళ్ల జనార్దన్ రెడ్డిదంపతులు, పయ్యావుల సతీష్, నడికుదురి వీరి బాబు, వణుకూరి సురేష్, విజేందర్ రెడ్డి, సునీల్,అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పసరలో మహిళా వైద్య శిబిరాలు ప్రారంభం.

### జిల్లా వైద్యాధికారి వేణుగోపాల్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మంగళవారం నాడు మహిళా వైద్య శిబిరాలను, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్యాధికారి వేణుగోపాల్ తెలిపారు.ఆరోగ్య కేంద్రంలో స్వస్తినారి స్వశక్తి పరివార్ అభియాన్ జరుగుతున్న వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు సందర్శించి సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరానికి వచ్చిన మహిళలతో మాట్లాడుతూ, మహిళా ఆరోగ్య వైద్య శిబిరాల గురించి గ్రామాలలో ఆశా కార్యకర్తలు ముందస్తుగా అవగాహన కల్పించాలని కోరారు. నిపుణుల వైద్యులచే నిర్వహిస్తున్న, మహిళా ఆరోగ్య శిబిరాలను మహిళలు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ములుగు జిల్లాలో మొత్తము 65 మహిళా ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య నిపుణులైన డాక్టర్లచే గుండెపోటు, మధుమేహము, థైరాయిడ్,ఒరల్ బ్రెస్ట్, సర్వైకల్, క్యాన్సర్లు, టీబి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు,కిశోర బాలికలకు రక్త పరీక్షలు మరియు వారి వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమాలా తో పాటు బ్లడ్ క్యాంపులు కూడా నిర్వహిస్తున్నామని , మహిళలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ వైద్య నిపుణుడు డాక్టర్ సాయి మునీద్, పసర వైద్యాధికారి డాక్టర్ మధు, ఆయుష్ డాక్టర్ సుచిత, డెమో సంపత్ ఫార్మసీ ఆఫీసర్ ల్యాబ్ టెక్నీషియన్ స్టాఫ్ నర్స్ ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంగపేట మండలాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా

### మంగపేట మండల కేంద్రములో త్వరలోనే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తాం. మంత్రి సీతక్క.





**మంగపేట సెప్టెంబర్22, ప్రభాతవార్త.** మంగపేట మండలంలో మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మి ్మ నరసింహా స్వామి దేవాలయం అభివృద్ధికి 25 కోట్ల నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి ప్రతిపాదనలు తయారు చేసి నేనే స్వయంగా ఇవ్వడం జరిగిందని కమలాపురం 15 లక్షల రూపాయల తో అంగడి రోడ్డుకు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.భాదిత కుటుంబాలకు దుప్పట్లు, చీర లను అందించామని రాష్ట్ర పంచాయితీ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. సోమవారం మంగపేట మండలం లోని కమలాపురం గ్రామంలో ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు ఇండ్ల లో నీళ్లు చేరి తీవ్రంగా నష్ట పోయిన 75 కుటుంబాలకు దుప్పట్లు, చీరలను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పంపిణీ చేశారు. అనంతరం అంగడి రోడ్డుకు 15 లక్షల తో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మంగపేట మండల అభివృద్ధి కృషి చేస్తానని త్వరలోనే మంగపేట మండల కేంద్రములో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తానని ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ అభివృద్ధి కోసం కేంద్ర మంత్రి గారికి 25 కోట్ల ప్రతిపాదనలు ఇవ్వడం జరిగిందని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో అభివృద్ధి చేసుకుందాం అని మంత్రి సీతక్కఅన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానో త్ రవి చందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రీ ప్రైమరీ బోధనకు దరఖాస్తులు ఆహ్వానం

### మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ



**వెంకటాపురం,ప్రభాతవార్త** ఎదిర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులు బోధించుటకు ఇన్స్ట్రక్టర్ , ఆయా నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో ప్రకటనలో తెలిపారు. విద్యార్హత ఇన్స్ట్రక్టర్ కు ఇంటర్మీడియట్, ఆయా కు 7వ తరగతి ఆసక్తి గల మహిళా అభ్యర్థులు ది.23.09.2025 సాయంత్రం 5 గంటల లోపు మండల విద్యాశాఖ కార్యాలయం లో దరఖాస్తులు అందచేయాలని కోరారు. ఆశక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో కోరారు.

## కర్రీ నాగేంద్ర బాబు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సీతక్క

మంగపేట సెప్టెంబర్22, ప్రభాతవార్త.



పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క మంగపేట మండలం, రాజుపేట గ్రామానికి చెందిన జిల్లా సోషల్ మీడియా కోర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు తండ్రి కర్రీ నర్సయ్య ఆదివారం అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు మంత్రి ధనసరి అనసూయ సీతక్క.ఈ కార్యక్రమం లో ములుగు డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా, మండల, గ్రామ సీనియర్, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

### సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ,ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటన విజయవంతం చేయాలని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ పిలుపునిచ్చారు . చెర్ప రవీందర్ మాట్లాడుతూ మంగళవారం ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన సమ్మక్క సారలమ్మ దేవతల దర్శనం కోసం వివిధ రకాల అభివృద్ధి పనులను ప్రారంబించడం కోసం మేడారం లో ముఖ్యమంత్రి పర్యటన ఉందన్నారు. ములుగు జిల్లా ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు అందరు హాజరు అయి విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

## నేడు సీఎం పర్యటన విజయవంతం చేయాలి.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మంగళవారం తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం పర్యటన విజయవంతం చేయాలని ములుగు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాసరి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏనుముల రేవంత్ రెడ్డి మేడారం సమ్మక్క సారలమ్మ దర్శించుకొని, జాతర నిర్వహణ పనులను ప్రారంభించడానికి విచ్చేస్తున్నారు. కావున జిల్లాలో ఉన్న అన్ని మండలాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అందరూ పాల్గొని, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చెయ్యాలని దాసరి సుధాకర్ కోరారు.

## యూరియా కొరతా రాకుండా చర్యలు చేపట్టాలి

*పరకాల సెప్టెంబర్ 22( ప్రభాత వార్త)*

రైతులకు యూరియా కొరతా రాకుండా చర్యలు చేపట్టాలి అని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం హన్మకొండ భవాని నగర్ లోని తన నివాసంలో గీసుగోండ,సంగెం,ఖిలా వరంగల్ మండలాల వ్యవసాయ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు యూరియా కొరత తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.నానో యూరియా వాడకం పెంచాలని, నానో యూరియా పై రైతులలో అవగాహన కల్పించాలని అన్నారు.అలాగే యూరియా పంపిణీని పూర్తిగా పర్యవేక్షి ంచి, దళారులు లేదా అక్రమ రవాణా లాంటి సమస్యలు



రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏడిఏ నర్సింగం, గీసుగోండ,సంగెం, ఖిలా వరంగల్ మండలాల ఏవోలు, ఏఈవోలు, సొసైటీ సీఈవోలు, ప్రైవేట్ కంపెనీల డీలర్లు పాల్గొన్నారు.

## ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు

*సెప్టెంబర్ 22 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*

తెలంగాణ ఆల్ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 26 అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం దసరా సెలవులను దివి :219 2025 నుండి 310 2025 వరకు ప్రకటించారు.కానీ హనుమకొండ జిల్లాలో గల ప్రైవేట్ పాఠశాలలన్నీ ప్రత్యేక తరగతులను ఎనిమిది,తొమ్మిది,10వ తరగతి విద్యార్థులకు ఫుల్ డే పాఠశాలలు నడుపుతున్నారు.ఈ విషయము తెలుసుకొని కాజీపేట నుండి హనుమకొండ జిల్లా లో ఉన్న పాఠశాలలకు వెళ్లి చూడగా ప్రభుత్వ ఆదేశాలను లెక్కచేయకుండా వారి సూచనలను పాటించకుండా యధావిధిగా ప్రైవేటు యజమాన్యాలు తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రైవేటు కార్పొరేట్ స్కూల్ లపై ఎస్.ఆర్,శ్రీ చైతన్య వంటి ప్రముఖ కార్పొరేట్ పాఠశాలలకు వెళ్లి హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి ఫోన్ ద్వారా సమాచారం తెలియజేశాను.వారు వెంటనే స్పందించి నేను ఎం.ఈ.ఓ ని పంపిస్తామని చెప్పగా చాలాసేపు వేచి చూశారు.ఎవరు కూడా పాఠశాలలకు రాలేదు.ఆ తరువాత అక్కడ ఉన్న యజమాన్యం తోటి చందర్ లాల్ నాయక్ చౌహాన్ మాట్లాడితే యజమాన్యం వారు మేము ఇప్పటినుండి సెలవులు



ప్రకటిస్తామని చెప్పారు.ఆ తర్వాత వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి, హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి,వరంగల్ కలెక్టర్ కార్యాలయంలో ఈ సమాచారం వినతి పత్రం అందించారు.ఇప్పటికైనా ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు,ప్రైవేట్ పాఠశాల యజమానులపై మేల్కొని కఠినమైన చర్యలు తీసుకోవాలని. ప్రైవేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ అనుమతి లేకుండానే తరచుగా సెలవులను పరిగణనలోకి తీసుకోకపోవడం వంటి విషయాల్లో ఇష్టారాజ్యం ప్రదర్శిస్తున్నాయి.!!ప్రభుత్వానికి తెలియకుండా సెలవుల సమయంలో పాఠశాలలు నడుపుతున్నారన్నారు.అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చందర్ లాల్ నాయక్ చౌహాన్, ఉపాధ్యక్షులు ముకుందం,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు చిందం ప్రకాష్,కార్యదర్శి ఆడేపు చంద్రమోహన్, మురళి,దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## గుట్టుగా యూరియా తరలింపు

*(పరకాల ప్రభాత వార్త )*

యూరియా దొరక్క నువ్వు వైపు రైతులు రోడ్డెక్కుతుంటే మరోవైపు ఓ వ్యవసాయ విస్తరణ అధికారి తన బంధువులకు యూరియాను తరలిస్తున్నాడు. చాలీచాలని యూరియా కోసం గంటల తరబడి చూర్ లైన్లో వేచి చూస్తూ రైతులు అవస్థలు పడుతుండగా, పరకాల మండలం నాగారం గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి కాటంరాజు అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ తన బంధువులకు కమలాపురం మండలానికి యూరియా తరలింపు వ్యవహారం పెద్ద ఎత్తున కలకలం రేపింది. సోమవారం ఆ వ్యవసాయ విస్తరణ అధికారి గుర్తుగా యూరియా తరలింపునకు ప్రయత్నం చేసిన ఘటన బయటపడింది. ఈ వ్యవహారాన్ని గమనించిన నాగారం గ్రామ రైతులు వాహనాన్ని రెడ్ హ్యాండెడ్ గా అడ్డుకున్నారు. నాగారం గ్రామానికి ఇవ్వాల్సి న యురియాను వ్యవసాయ విస్తరణ అధికారి రాజు కమలాపురం మండలానికి వాహనంలో తరలిస్తున్న 8 బస్తాల యూరియాను రైతులు వెంబడించి నడి కూడ మండల కేంద్రం సమీపంలో అడ్డుకొని నిలిపివేశారు. ఈ ప్రాంత రైతులు యూరియా కోసం అరిగోశ పడుతుండగా వ్యవసాయ అధికారులే ఇతర ప్రాంతాలకు, తమ బంధువులకు అక్రమంగా తరలిస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి వ్యవసాయ విస్తరణ అధికారి కాటన్ రాజు పై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# నిరక్ష్యం వహించిన వైద్యుల పై చర్యలు

ఎమ్మెల్యే,నాగరాజ్

*సెప్టెంబర్ 22 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)*



జ్యోతి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని నిమ్స్ కి పంపించాలని ఆదేశించిన ఎమ్మెల్యే నాగరాజు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని అయోధ్య పురానికి చెందిన ఇలాసారపు.జ్యోతి ఈ నెల 17న తీవ్ర జ్వరంతో ఎంజీఎం ఆస్పత్రిలో చేరికైంది. చికిత్స నిర్వహించిన వైద్యులు రక్తం ఎక్కించాల్సిందిగా సూచించారు ఈ క్రమంలో జ్యోతి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించారు.రక్తం తక్కువగా ఉండడం రక్త కణాల సంఖ్య పడిపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎక్కించాలని జ్యోతి బంధువులకు సూచించారు.ఎంజీఎం ఆస్పత్రిలోని రక్త నిధి నుండి రక్తాన్ని తీసుకురాగా ఓ పాజిటివ్ కు బదులుగా వైద్యులు బి పాజిటివ్ ఎక్కించారు అనే విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,కేఆర్.నాగరాజు ఆస్పత్రిలో



చికిత్స పొందుతున్న జ్యోతి నీ పరామర్శించి జ్యోతి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొనుగా నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.మరింత మెరుగైన వైద్యం అందించడం కోసం హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించాలని వైద్యులను కోరి వెంటనే నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి తక్షణమే నిమ్స్ ఆసుపత్రికి పంపించాలని వైద్యులను ఆదేశించారు. నిరక్ష ్యంల్ల వహించిన వైద్యుల పై చర్యలు తీసుకునే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు..ఈ సందర్భంగా ఎంజీఎం,ఆర్.ఎం.ఓ అశ్విన్,వైద్యులు,హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హాసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్,గడ్డం అరుణ్,తో పాటు తదితరులు పాల్గొన్నారు..




## ప్రజావాణి కి విశేష స్పందన

*ప్రభాతవార్త సుబేదారి:*

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని విన్నవిస్తూ 157 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

*ప్రభాతవార్త సుబేదారి:*

ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘట న మండలంలోని పంతిని గ్రామంలో సోమవారం చోటు చే సుకుంది.ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్ర కారం పంతిని గ్రామానికి చెంది న నర్మెట శశి కుమార్(47) క ల్లు గీత కార్మికుడు, కౌలు రైతు వ్యవసాయ నిమిత్తం అప్పులు కాగా ఇటీవల కూతురు వివా హం కోసం సుమారు ఆరు ల క్షల వరకు అప్పులు చేశారు. ఈ విషయంలో తన భార్యతో అప్పుడప్పుడు అప్పులు గురిం చి చర్చిస్తూ బాధపడేవాడు.ఈ క్రమంలో అద్దెకున్న ఇంట్లో సో మవారం ఉదయం తన భార్య కూతురు ఇద్దరు ఇంటి బయట వంట గిన్నెలు కడుక్కొని ఇంట్లో కి వచ్చేసరికి అప్పుల కారణం గా అతడు మనస్థాపానికి గురై ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహ త్యకు పాల్పడ్డాడు..దీంతో తల్లి,కూతుర్లు కేకలు వేయడంతో చుట్టుపక్కల వా రు చేరుకొని అతడిని కిందికి దింపి వెంటనే హుటాహుటిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు పరీ క్షి ంచిన వైద్యులు ఆయన అప్ప టికే మృతి చెందినట్లు నిర్ధారించారు

## కాంగ్రెస్ మాజి కార్పోరేటర్ పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే,

సెప్టెంబర్ 22 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త) కాజీపేట ప్రాంతానికి చెందిన కాంగ్రేస్ సీనియర్ నాయకులు మాజి కార్పొరేటర్ రావుల.సదానందం అనారోగ్యంతో మృతి చెందగా అయన పార్థివదేహానికి వరంగల్ పశ్చిమ నియొజకవర్గం ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి,వారి అల్లుడు కాంగ్రేస్ రాష్ట్రా యువజన నాయకులు,విష్ణు వర్ధన్ పూల మాల వేసి నివాళులు అర్పించి.,అంతిమ యాత్రల్లో పాల్గొనారు.వారి వెంట తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్,సిరిసిల్ల రాజయ్య ,కార్పొరేటర్ జక్కుల.రవీందర్ యాదవ్,సుంచు.అశోక్,కాంగ్రెస్ పార్టీ,ప్రజా ప్రతినిధులు,అయ డివిజన్ ప్రెసిడెంట్లు,ఇంచార్జులు,యూత్ కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన దుర్గా నవరాత్రి ఉత్సవాలు

*పరకాల సెప్టెంబర్ 22 (ప్రభాత వార్త)*



పరకాల పట్టణంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణ కేంద్రంలోని శ్రీ భవాని కుంకుమేశ్వర స్వామి, దుర్గామాత ఆలయాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గల ప్రధాన ఆలయాలు, ముఖ్య కూడళ్ళ, కమ్యూనిటీ భవనాల్లో ప్రత్యేక పూజలు అనంతరం దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టించారు.ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిమొక్కలు చెల్లించుకున్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీలు, నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానాలు నిర్వహించారు. నవరాత్రులు ప్రత్యేక పూజల అనంతరం దుర్గామాత విగ్రహాలనుచలి వాగు, చెరువులలో నిమజ్జనం చేయనున్నారు.కాగా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

# శ్రీ భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**



వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన భద్రకాళి దేవస్థానంలో 2025 విశ్వావసు నామ సంవత్సర శ్రీ భద్రకాళి దేవి శరన్నవరత్ర మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా ప్రారంభయ్యాయి.. ఉదయం 0400 గంటలకు నిత్యహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్చకులు అమ్మవారికి ఉత్సవానుజ్ఞ ప్రార్ధన జరిపారు. అమ్మవారు అనుగ్రహించిందన్న సూచన రాగానే గణపతి పూజ, పుణ్యహవాచనం, ఉత్సవ పూర్వాంగ విధి నిర్వహించిన పిమ్మట అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించారు. పంచామృతాలు, పంచోధకాలు, ఔషధులు, వృక్షపల్లవ కషాయాలు, సుగంధ ద్రవ్యాలు ఇత్యాది పలు విధములైన వస్తు సంభారములతో రెండు గంటల పాటు సాగిన ఈ అమ్మవారి అభిషేకం ఒక అమితమైన ఆనందాన్నికలిగించింది. అనంతరం నవరాత్రులను వరంగల్ పశ్చిమ ఏం ఎల్ ఏ నాయిని రాజేందర్ రెడ్డి , పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన ఏం ఎల్ ఏ దంపతులకు మరియు ఎం పి కడియం కావ్య కు ఆలయ చైర్మన్ డాక్టర్ బి శివసుబ్రహ్మణ్యం ధర్మకర్తలు తణుకునూరు వీరన్న కటకం రాములు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి ఓరుగంటి పూర్ణచందర్ తొగరు క్రాంతి బింగి సతీష్ మోత్కూరి మయూరి గాండ్ల స్రవంతి అనంతుల కార్యనిర్వహణాధికారి రామల సునీత భద్రకాళి శేషు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ రోజు భేరీపూజ జరిపిన అనంతరం ఉత్సవాల ధ్వజారోహణం జరిపారు. అమ్మవారిని బాలాత్రిపుర సుందరిగా అలంకరించి పూజారాధనలు జరిపిన తర్వాత అమ్మవారిని ఉదయం వృషభ వాహన సేవ మీద సాయంకాలం మృగవాహన సేవ మీద ఊరేగించారు. వృషభ వాహన సేవ మీద ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడంవలన ధర్మశ్రద్ధ, మృగ వాహన సేవమీద ఊరేగుతున్న అమ్మవారిని దర్శించడం వలన చంచలత్వాన్నివీడి మనస్సు సాధనలో నిమగ్నమై సాధకుడి సాధన సక్రమంగా సాగుతుందని భద్రకాళి శేషు తెలిపారు. అట్లే బాలా త్రిపురసుందరి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించిన భక్తులకు కుండలినీ శక్తి జాగృతమై సాధనకు ఆటంకం కలిగిస్తున్న అసూరీ శక్తులను దూరం చేస్తుంది. కుండలినీ శక్తి జాగృతమైన సాధకులకు సకలార్ధసిద్ది కలుగుతుంది. ఉభయ దాతలైన ప్రముఖ పారిశ్రామికవేత్త శబాసాని విశ్వప్రకాశ్ -శోభ దంపతులు, బాసాని సాయి వీక్షి త్ రాజ్‌డాక్టర్ నిహంతి దంపతులు, బాసాని కావ్యత్, హైదరాబాద్ వాస్తవ్యులు దొంతుల కృష్ణారెడ్డి సుధా దంపతులు తోట కిరణ్ కుమార్ కీర్తి దంపతులు మహేష్ జాజు భావన జాజి దంపతులు మరియు దేవరాజ్ బజాజ్ సుశీల దంపతులకు పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహుకరించి ప్రసాదములు ఆందజేశారు. తదుపరి నవరాత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేద పారాయణం మరియు మాన్యుసూక్త సహస్రావర్తన పురస్సర మారుతి యాగం, శత చండీ యాగం, మహారుద్ర యాగం, గణేశ యాగం, సుదర్శన యాగం, సౌరయాగం, మహాలక్షి ్మ యాగం, దశమహావిద్య యాగం, దుర్గా యాగం, సరస్వతి యాగం నిర్వహించుటకు దాతలచే యాగ సంకల్పం చేయించి యాగములు ప్రారంభిచారు. అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి.

# బాధ్యతల్లో రాణించాలంటే జర్నలిస్టులు అధ్యయనం చేయాలి

## జర్నలిస్టులకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు ఇవ్వాలి.. సమస్యలు వెంటనే పరిష్కరించాలి.. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట ప్రధాన కార్యదర్శి, బీ. బసవపున్నయ్య..



**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 22 : ప్రభాత వార్త**

జర్నలిస్టులు వారి బాధ్యతల్లో రాణించాలంటే నిరంతరం అధ్యయనం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ మీడియా కమిటీ సభ్యులు బీ. బసవపున్నయ్య అన్నారు. సోమవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్ లో టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా మహాసభలు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. బసవపున్నయ్య, అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, రాజశేఖర్, దయాసాగర్, రఘు, హనుమకొండ జిల్లా అధ్యక్షలు కార్యదర్శి టీవీ రాజు, అంతడుపుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, వృద్ధ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యాజమాన్యాలు మహిళ జర్నలిస్టులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డుల ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ సమిష్టి నిర్ణయంమేరకు పని చెయ్యాలని, నిబంధనల ప్రకారం జర్నలిస్టుల సమస్యపై పని చెయ్యాలని సూచించారు. కానీ నాయకత్వం మారుతుందనే భయంతో వరంగల్ లో తమ సంఘం ఆధ్వర్యంలో కొందరు కమిటీలు వేస్తున్నారని ఆరోపించారు. అవి చెల్లవని, రాష్ట్ర కార్యదర్శుల సమక్షంలో వేసిన ఈ కమిటీనే చెల్లుతుందని తెలిపారు. ప్రభుత్వం త్వరలో జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వబోతుందనితెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు కృషి చేయాలని సూచించారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలపై వార్తలు రాయాలని, తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ ఇన్ ఛార్జ్ ఈ. చంద్రశేఖర్ మాట్లాడుతూ టీ డబ్ల్యూ జే ఎఫ్ మహాసభల సందర్భంగా వరంగల్ పోరాటస్ఫూర్తిని చూపిన జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులతో నడుస్తున్న సంఘం టీ డబ్ల్యూ జే ఎఫ్ అని, తమ సభ్యుల కోసం, జర్నలిస్ట్ ల కోసం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. జీ రఘు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలకోసం, ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలు తీర్మాణాలను చేశారు. కార్యక్రమం లో టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, భూపాలపల్లి జిల్లా బాద్యులు సతీష్, హనుమకొండ జిల్లా బాద్యులు టీవీ రాజు, అంతడుపుల శ్రీనివాస్, వరంగల్ జిల్లా నాయకులు ఈర్ల సురేందర్, గాయపు రాజు రెడ్డి, ఆనంతుల రమేష్, బోనాల సాంబయ్య, కిషన్ నాయక్, కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు. నూతనకమిటీ ఎన్నిక..టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా పొడేటి అశోక్, కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్, కోశాధికారి గా గాయపు రాజు రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఆనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జోగుల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా కందికట్ల వెంకట్, కొమ్ము రాజు, గుగులోత్ కిషన్, బోనాల సాంబయ్య, సహాయ కార్యదర్శులుగా గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి, గడ్డం భాస్కర్, మొదరబోయిన శ్రీనివాస్, సధిరం కుమార్, జిల్లా రమేష్, 15 మంది ఈసీ సభ్యుల ను ఎన్నుకున్నారు.




## తస్మత్ జాగ్రత్త... అంతర్రాష్ట్ర దొంగలు వస్తున్నారు

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:**

గ్రామాల్లోకి అంతరాష్ట్ర దొంగలు వస్తున్నారు తస్మత్ జాగ్రత్త ముల్కనూర్ ఎస్సై రాజు హెచ్చరించారు. స్థానిక ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ పరిసర ప్రాంతాలలో ఆరుగురు వ్యక్తులతో కూడిన అంతరాష్ట్ర దొంగల ముఠా సంచరిస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నారని మండల ప్రజలందరూ అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను కనబడితే వెంటనే పోలీస్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు. విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకూడదని మండల ప్రజలను సూచించారు.

## త్రిపుర సుందరిగా భద్రకాళి

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:**



వీరభద్రుని ఆలయంలో బాల త్రిపుర సుందరి రూపంలో భద్రకాళి అమ్మవారిని అర్చకులు అలంకరించారు. సోమవారం రోజున కొత్తకొండ వీరభద్ర దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో సందర్భంగా భద్రకాళి అమ్మవారు బాల త్రిపుర సుందరిగా, వీరభద్ర స్వామికి అభిషేకం, భద్రాచలం అమ్మవారికి కలశ స్థాపన, గణపతి పూజ, స్వస్తి పుణ్యా వాచనం, చతుష్టి సహిత లలితా సహస్ర నామ పారాయణం, చతుర్వేద పారాయణం, అర్చకులు నిర్వహించారు. ఈఓ కిషన్ రావు ఆలయ ప్రధాన అర్చకులు రాజయ్య ముఖ్య అర్చకులు రాంబాబు, శ్రీకాంత్ అర్చకులు సందీప్ శ్రావణ్ శరత్ చంద్ర శివకుమార్ భక్తులు గ్రామ ప్రజలు, ఆలయ సిబ్బంది రవి,రాజు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## "ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం"

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

### -ప్రజాదివాస్‌లో 12 ఫిర్యాదుల స్వీకరణ

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ప్రజల నుండి మొత్తం 12 వినతి పత్రాలను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టేలా సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి సమస్యపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని, ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా కట్టుబడి ఉంటామని,పారదర్శకతతో పనిచేయడం పోలీసు విభాగం ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.



# ఊరికెళ్లుతున్నారా... జర ఇల్లు భద్రం..

**- జనగామ పట్టణ, మండలప్రజలకు పోలీసుల విజ్ఞప్తి**

**- జనగామ సీఐ పి.సత్యనారాయణ రెడ్డి**

*జనగామ టౌన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

దసరా పండుగకు తదితర సొంత పనుల నిమిత్తం ఊర్లకు ప్రయాణాలుచేపట్టే ప్రజలు జరభద్రంగా ఉండాలని సీఐ పి.సత్యనారాయణరెడ్డి తెలిపారు. వరంగల్ సీపీ ఆదేశాలమేరకు దసరా పండుగకు ఊర్లకు వెళ్లే ప్రజలు భద్రంగా ఉండాలనే సమాచార ఆటోలను ఎస్ఐ భరత్, పోలీసు సిబ్బందితోపాటు ఆటోకార్మికులతో కలిసి సీఐ పి.సత్యనారాయణరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పట్టణంలోని వీధి వీధిన, గ్రామాలలో ప్రజలకు ఊర్లకు వెళ్లాల్సి వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం సీఐ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప, పక్కింటి వారికి, తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు అన్నారు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలని, ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్‌తో లాక్ వెయ్యడం మంచిదని సూచించారు. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్, సెక్యూరిటీ గార్డ్, సర్వెంట్‌గా నియమించుకోవాలన్నారు. అలాగే సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండని సూచించారు. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఆన్‌లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్‌లో మీ ఇంటిని, పరిసరాలను ప్రత్యేక్షంగా చూసుకొవచ్చునని, సెక్యూరిటీ సర్వేలైన్స్‌కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలని, ఇంటికి తాళంవేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలన్నారు. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని సూచించారు. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలని, ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడాలన్నారు. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నదని సూచించారు. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్‌కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండని, అలాగే డయల్ వందకు కాల్ చేయండని, ప్రజలు పోలీస్‌శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకారం అందిస్తే చోరీల నియంత్రించడం సులభం అన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయ - పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు ఘనసన్మానం

*జనగామ టౌన్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

జనగామ జిల్లా కేంద్రంలోని మహర్షి విద్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో స్నేహ ప్రగతి సంఘం ఆధ్వర్యంలో పధోన్నతి పొందిన ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన, అలాగే పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పధోన్నతి పొందిన బిట్ల రవిశంకర్, కంసాని మధుసుధన్, బానోతు రవీందర్, స్కూల్ అసిస్టెంట్లుగా పధోన్నతి పొందిన ధరావత్ గోపి కిషన్, ధరావత్ కీమా, కందగట్ల ఆనంద్ ప్రసాద్, అలాగే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన నర్ర గోపాల్‌రెడ్డిలను స్నేహ పరపతిసంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు ఇమ్మడి జగ్గారెడ్డి, ప్రధాన కార్యదర్శి కలకుంట్ల వెంకటరాజయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలాపవిత్రమైనదని అలాంటిది అలాంటి వృత్తిని నిబద్ధతతో నిర్వహించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని వారు సూచించారు. అనంతరం బి.వాసు మాట్లాడుతూ సమాజం అంతా కూడా తీవ్రమైనటువంటి సంక్షోభంలో ఉందని, ఈ సంక్షోభానికి కారణం ఉపాధ్యాయులు తమ చేతిలోని కర్రను దూరంపెట్టడమేనని, అందుకే ఈరోజు సమాజం సమాజంలో అనేక దుష్పరిమాణాలు సంభవిస్తున్నాయని, భవిష్యత్తు సమాజ నిర్మాణంలో పాలుపంచుకునే నేటి విద్యార్థుల తలరాతను మార్చే గొప్పఅవకాశం ఉపాధ్యాయులదని, అలాంటి ఉపాధ్యాయ వృత్తిని నిబద్ధతతో కలిగి పని చేయాలని వారు ఉద్బోధించారు. " ఉపాధ్యాయులు కేవలం సమాచారం అందించే వారు మాత్రమే కాకుండా జ్ఞానాన్ని అందించి విద్యార్థుల జీవితాన్ని సరైన మార్గంలో నడిపించేది గురువు అని, అందుకే గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః. వేదాల నుండి కూడా గురువుకు అంత అద్భుతమైనటువంటి స్థానాన్ని కల్పించారని, అలాంటి గురుస్థానాన్ని మనం సార్థకం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తగా యాదగిరి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు సంపత్, శ్రీనివాస్, కృష్ణారావు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## సొంత ఖర్చులతో ప్రధాన రహదారికి మరమ్మతు

*నర్మెట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

జనగామ-నర్మెట ప్రధానరహదారిలో నర్మెట మండలకేంద్రానికి సమీపంలోని కల్వర్ ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా దెబ్బతింది. దీంతో వాహన చోదకులకు ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. కాగా, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాలతో ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి తన సొంత ఖర్చులతో సోమవారం కల్వర్టుపై సీసీ రోడ్డు వేయించారు. గతంలో స్థానిక ఎస్ఐ ఎన్.నగేష్ ప్రత్యేక చెరువుతో బీటీ పోయించినా వర్షాలకు రోడ్డు పూర్తిగా కోతకు గురైంది. దీంతో మరి ఇబ్బందికరంగా మారింది. అధికారులు తక్షణమే స్పందించి పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాలని ప్రజల కోరుతున్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నగేష్, మండలశాఖ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, జిల్లా, మండలనాయకులు దేవులపల్లి భాగ్యలక్ష్మీ, కూకట్ల చంద్రమౌళి, పరుశురాములు, ప్రజ్ఞాపూర్ శ్రీధర్, బాల్‌సింగ్, మోహన్‌రెడ్డి, వీరారెడ్డి, భూపతిరెడ్డి గొట్టే రాజశేఖర్, తుంగయాదగిరి, శివరాత్రి మహేష్, గంగం రాజిరెడ్డి, జేరిపోతుల మధు తదితరులు పాల్గొన్నారు.



## ప్రారంభమైన దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు

*తరిగొప్పుల, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు తరిగొప్పుల మండలంలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలకేంద్రానికి చెందిన దుర్గామాత ఉత్సవసమితి ఆధ్వర్యంలో స్థానిక చెన్నకేశవ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం మొదటిరోజు అమ్మవారు పండితులు చెప్పల సతీష్‌శర్మ సేవలో బాలత్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. దసరాపండగలో భాగంగా జరుపుకునే తొమ్మిదిరోజుల దేవి ఉత్సవాలు మత సామరస్యానికి, సంప్రదాయ, ఆధ్యాత్మిక, భక్తి శ్రద్దలకి ప్రతీకగా ఉంటాయని నిర్వాహక భక్త కమిటీ సభ్యులు తెలిపారు.






## ఘనంగా దేవీ నవరాత్రులు

*నర్మెట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

నర్మెట మండలంలో దేవీనవరాత్రుల ఉత్సవాలను భక్తులు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పలుయువజన సంఘాలు నర్మెట యాదవసంఘం ఆధ్వర్యంలో వెల్దండ, మచ్చుపాడు అమ్మవారి



విగ్రహాలను మేళ తాళాలు, డప్పువాయిద్యాల డీజేపాటలతో ఊరేగించి ప్రత్యేకంగా అలంకరించిన మంటపాలలో ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. మొదటిరోజు అమ్మవారు శ్రీబాలా త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనమిచ్చింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు నక్కల రవి, నిమ్మకంటి రఘుపతి, బొలగమా అవినాష్, ప్రశాంత్, బొడ్డు సుధాకర్, కన్నెబోయిన రాజు, నక్కల మహేష్, ఎర్రబోయిన శ్రీకాంత్, భగవంతు రెడ్డి, సంపత్, అరవింద్, రాకేష్, వెంకన్న, భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నవదుర్గ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు

*బచ్చన్నపేట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

నవదుర్గ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సోమవారం ప్రారంభమయ్యాయి. బచ్చన్నపేట మండలంలోని విఎస్ఆర్ నగర్ గ్రామానికి చెందిన నవదుర్గయూత్ ఆధ్వర్యంలో గత మూడుసంవత్సరాలుగా దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సోమవారం నవదుర్గ యూత్ సభ్యులు దుర్గామాత ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. అమ్మవారు కొలువుదీరిన మొదటి రోజు బాలా త్రిపురసుందరిని నవదుర్గ యూత్‌సభ్యులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక



పూజలునిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ద్వారా, యువతకు సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను తెలుస్తాయి. ఈ ఉత్సవాల ద్వారా, ప్రజలు భక్తి, సంప్రదాయం సంస్కృతిని స్ఫూర్తిగా తీసుకుంటారు. నవదుర్గ యుత్‌సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవదుర్గయుత్ సభ్యులు పాల్గొన్నారు.

## సీపీఎం మండల కార్యదర్శిగా పండుగ రాజారాం

*నర్మెట, సెప్టెంబరు 22 ప్రభాతవార్త :*

సిపిఎం మండల కార్యదర్శిగా నర్మెట మండలకేంద్రానికి చెందిన పండుగ రాజారాం ఏకగ్రీవ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని అభివృద్ధి చేయాలని జనగామ నర్మెట ప్రధాన రహదారిలో రెండు కల్వర్టులు తక్షణం పునరుద్ధరించాలని, వేలసంఖ్యలో ఉన్న కోతుల నివారణకు సత్వరం చర్యలు చేపట్టాలని, ఉచిత వైద్యం విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు సరిపోను యూరియా అందించాలని, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పించాలని పెండింగ్లో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పార్టీలకు అతీతంగా అందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, అసంఘటిత కార్మికుల ఓపీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని సభలో తీర్మానించారు. కార్యక్రమంలో ప్రజ్ఞాపూర్ నర్సింహులు, రవీందర్, ప్రజ్ఞాపూర్ సిద్దులు, ఇరుగు కృష్ణమూర్తి సభ్యులను ఎన్నుకున్నారు.



# రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

## మొక్కజొన్న పంటను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



రైతులకు యూరియా సకాలంలో అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న పంటను పరిశీలించారు. అనంతరం పెద్ది మాట్లాడుతూ యూరియా కొరత మొదలుకుని తెలంగాణ రైతాంగం వరంగల్ జిల్లా రైతాంగం నర్సంపేట ప్రాంత రైతాంగం వరి, మొక్కజొన్న, పత్తి పంట , 50 శాతం పైబడి దిగుబడి నష్టపోయారని, చేతికి వచ్చినటువంటి మొక్కజొన్న పంట ఇప్పటి వరకు 1951 రూపాయి ధరకి రైతుల అమ్ముకునే దుస్థితి వచ్చిందన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉండడం దురదృష్టకరమని, దీనికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆలోచన లేకపోవడం రైతులకు సంబంధించిన పంటల కొనుగోళ్లలో కుంభకోణాలు చేయాలా, సంపాదించాల అని ఆలోచన తప్ప రైతులను ఎన్నడు ఆదుకునే ప్రయత్నం చేయలేదు. దిగుబడి తగ్గడానికి యూరియా కొరతకు కారణం కొరతకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కారణం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు కూడా కారణమే అన్నారు. ముందస్తు ప్రణాళిక లేకపోవడం వలన సకాలంలో యూరియ అందించకపోవడం వలన ఇవాళ పెట్టుబడి రైతులకు పూర్తయిందన్నారు. పంటలు హార్వెస్టింగ్ దశకు వచ్చాయి మూడు పంటలకు సంబంధించి 50 శాతం పైబడి పంట దిగుబడి తగ్గిపోతుంది వెంటనే ప్రతి ఎకరాకు రైతుకు 25వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని టిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా మేడారానికి వస్తున్నారు మేము డిమాండ్ చేస్తున్నాం రేపు కచ్చితంగా ఈ మొక్కజొన్న ధరలు పూర్తిగా పడిపోయినాయి బోనస్ ఇస్తామని చెప్పి గద్దెనెక్కినారు మద్దతు ధరకు కూడా దిక్కులేదన్నారు. 2400 రూపాయలు మద్దతు ధర ఉండంగా 1951 మించి ధర వచ్చే పరిస్థితి లేదు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలి .. రేపు మార్కెట్ కొనుగోలు కేంద్రాలు మద్దతు ధర కొనుగోలు మీద మేడారం కు వచ్చే రేవంత్ రెడ్డి వెంటనే ప్రకటన చేయాలన్నారు. నష్టపోయిన ప్రతి పంటకి ప్రతి రైతుకు 25వేల రూపాయలను వ్యవసాయ శాఖను ఆదేశించి సర్వే నిర్వహించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని చెప్పి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి ఉంది దీనికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించి ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని చెప్పి బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇవాళ 250 చోట్ల యూరియా కోసం క్యూలైన్లలో నిలబడ్డారు. కాంగ్రెస్ పరిపక్వత లేని విధానాల వల్ల యూరియా కోసం వృద్ధులు, మహిళలు చంటి బిడ్డలతో ఎదురు చూస్తున్నారు. ఇవాళ ఒక్కరోజే లక్షన్నర పైచిలుకు మంది రైతులు యూరియా కోసం బారులు తీరారు. సకాలంలో యూరియా అందించాక పంటలు ఎర్రబారాయి.. పంటల దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది. లక్షా 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని ప్రభుత్వం చెప్తోంది. వారం పది రోజుల తర్వాత యూరియా ఇస్తే ఏం ఉపయోగం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ పార్టీ బాధ్యులు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, మండల పార్టీ బాధ్యులు ,నాయకులు, రైతులు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారము నర్సంపేట మండలంలో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం చిన్న గురిజాల, జి జి ఆర్ పల్లె, గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలని అలాగే మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలందరికీ పూర్తి అవగాహన కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు కావున ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేసే పార్టీ గెలుపుకు సహకరించాలి కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు అలాగే గ్రామంలో నూతనంగా గ్రామ పార్టీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిన్న గురిజాల గ్రామ పార్టీ అధ్యక్షునిగా రాగిరి కమలాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మిట్టపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి స్వామి, జి జి ఆర్ పల్లి గ్రామ పార్టీ అధ్యక్షునిగా మిట్టపల్లి సురేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బైరబోయిన రాకేష్, ప్రధాన కార్యదర్శిగా బుస రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గజ్జిరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ పెండ్యాల మధు, మండల పార్టీ ఉపాధ్యక్షులు దౌడు భాస్కర్, చెన్నారావుపేట మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, సీనియర్ నాయకులు అమ్మిరెడ్డి శంకరయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ముఖ్య కార్యకర్తలు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలను సద్వినియోగ పరుచుకోవాలి

నల్లబెల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



ప్రతి వ్యక్తి బ్యాంకు సేవలను సద్వినియోగపరుచుకోవడం తోపాటు అందరికీ లబ్ధి చేకూరే ప్రభుత్వ పథకాలలో అవగాహన కలిగి ఉండాలని ఆర్.బి.ఐ హైదరాబాద్ సీజీఎం రీజనల్ డైరెక్టర్ చిన్మయి కుమార్, ఆర్.బి.ఐ ముంబాయి కో సిజిఎం ఆర్ గిరిధరన్ పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో సోమవారం జన సురక్ష ప్రచారం అవగాహన కార్యక్రమాన్ని యు బి ఐ సెంట్రల్ కార్యాలయం నుంచి ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ.. పి ఎం జె జె బి వై, పీఎం ఎస్బి వై, ఏపీ వై, తోపాటు రీ కేవైసీ అనే అంశాలపై ఖాతాదారుల తో పాటు ప్రజలకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి వ్యక్తి బ్యాంకు ద్వారా సేవలను సద్వినియోగపర్చుకోవడం తోపాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా అందించే పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా అన్ని విధాల ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సిజిఎం జోనల్ హెడ్ తెలంగాణ అధికారి కర్నే భాస్కరరావు. జిఎంఆర్బిఐ హైదరాబాద్ ముత్యాల ఘనాన సుప్రభాత్, డి జే యం ఆర్ ఎక్స్ వరంగల్ గంటి కమలాకర్, ఎల్డిఎం హవేలీ రాజు, నోడల్ అధికారులు రవివర్మ జీవన్ నర్సంపేట బ్రాంచ్ మేనేజర్ బాలాజీ సి బి సి గ్రామ తరంగ ఇన్చార్జ జనార్ధన్ గూడూరు కేసముద్రం నర్సంపేట బ్రాంచ్ లకు చెందిన బ్యాంక్ మిత్రులు స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షునిగా కొమ్మురాజు

నల్లబెల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుని గా మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన కొమ్ము రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం నూతన జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ పేర్కొన్నారు. సోమవారం వరంగల్ పట్టణంలో టి డబ్ల్యూ జేఎఫ్ వరంగల్ జిల్లా మహాసభ అశోకు అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య పాల్గొని పత్రికా రంగానికి సంబంధించిన అనేక సమస్యలపై సాధించుకునే హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకోగా జిల్లా ఉపాధ్యక్షుడిగా కొమ్ము రాజు ను ఎన్నుకోవడం పట్ల ఎన్నికల సహకరించిన తోటి పాత్రికేయులకు జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులకు రాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

## లంబాడీల అక్రమ అరెస్టులు సరికావు

నర్సంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



లంబాడీల అక్రమ అరెస్టులను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసునాయక్ అన్నారు. సోమవారం లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చలో ప్రగతి భవన్ విషయంలో ముందస్తు అక్రమ అరెస్టులు చేశారు. నర్సంపేట పోలీసులు లంబాడి ఆదివాసులు మధ్య చిచ్చు పెడుతున్న భద్రాచలం కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆదిలాబాద్ కు చెందిన సోయం బాబురావు వీరిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, పార్టీ సభ్యత్వం నుంచి తొలగించాలని తదితర డిమాండ్లతో చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి సుప్రీంకోర్టులో లంబాడీలు ఎస్టీ హోదా కలిగి లేరు అని పెట్టిన కేసును విత్డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో తేజావత్ వాసు నాయక్ లంబాడి హక్కుల పోరాడు సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భూక్య జగన్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి, వరంగల్ జిల్లా అధ్యక్షులు తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ సుభాష్ నాయక్, తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షుడు భూక్యా కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ కార్యక్రమం

ఖానాపురం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ స్వశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బిందు, పిల్లల వైద్య నిపుణులు మెడికల్ కాలేజీ నర్సంపేట వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పాల్గొని పిల్లలను పరీక్షలు నిర్వహించి మందులు, తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని, పిల్లలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, జలుబు, దగ్గు, జ్వరం నిమోనియా , ఇలాంటివి వస్తే తప్పనిసరిగా పిల్లల వైద్య నిపుణులను సంప్రదించాలని, సరైన పోషకాహారం వల్ల ఎదుగుదల ఉంటుందని అట్లాగే పిల్లలకుశీతల పానీయాలు ఐస్ క్రీం, స్వీట్స్, బయటి ఆహారం తినిపించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత, వైద్య సిబ్బంది దామోదర్ రెడ్డి, దేవిచిన్ని, హేమలత కనక లక్ష్మి శ్రీనివాస చారి భాస్కర్‌హరికిషన్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

ఖానాపురం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



శరన్నవరాత్రి ఉత్సవాలను మండల వ్యాప్తంగా ప్రజలు భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని సీతరామచంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద ఆచార్యులు పర్వతపునేని శివప్రసాద్‌శాస్త్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. మొదటి రోజైన సోమవారం అమ్మవారు బాలత్రిపురదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. బుదరావుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద సైతం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు.

# సింగరేణి ఉద్యోగి అత్యుత్తమ పురస్కారం

భూపాలపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



భూపాలపల్లి సింగరేణి గనులలో పనిచేస్తున్న వాసినేని శ్రీనివాసరావు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న క్రమంలో ఆంధ్రప్రదేశ్ మదర్ సర్వీస్ సొసైటీ సేవా రత్న అవార్డు నుంచి ఘనంగా సత్కరించింది. భూపాలపల్లి పట్టణంలోని ఎల్బీనగర్లో నివాసం ఉంటున్న శ్రీనివాసరావు స్వచ్ఛందంగా 10 సార్లు రక్తదానం చేయడంతో పాటు 30 మంది అనాథ పేద పిల్లలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అంతేకాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పనిచేస్తున్న ఆయనను గుర్తించి సేవా రత్న అవార్డును ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజిత షిండే, సొసైటీ అధ్యక్షులు మల్లాది ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు. భూపాలపల్లి ప్రాంతానికి చెందిన శ్రీనివాసరావుకు అత్యుత్తమ సేవ రత్న అవార్డు రావడం పట్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

# నత్త నడకన కొనసాగుతున్న రివైజడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ల పంపిణీ

## సింగరేణి వ్యాప్తంగా వేలాదిమంది ఎదురుచూపు

భూపాలపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



దేశాభివృద్ధికై తమ కండలను కరిగించి పనిచేసి దిగిపోయిన తరువాత కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ద్వారా సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ స్వీకరిస్తున్నారు. విశ్రాంత ఉద్యోగి మరణించిన పిదప అతని జీవిత భాగస్వామికి 60!!పెన్షన్ లభిస్తుంది. ఇట్టి వితంతువు పెన్షన్ తీసుకోవటానికి కార్యాలయాల చుట్టూ తిరగకుండా భర్త కోల్పోయిన జీవిత భాగస్వామికి త్వరగా పెన్షన్ తీసుకోవడానికి కోల్ మైన్స్ ప్రావిడెంట్ సంస్థ అధికారుల ఉత్తర్వుల మేరకు 27 జులై 2023 నాడు సింగరేణి యాజమాన్యం సింగరేణి విశ్రాంత ఉద్యోగులందరు తమ ఆధార్ కార్డ్,భార్య ఆధార్ కార్డ్, పెన్షన్ తీసుకునే బ్యాంక్ లో "ఫార్మర్,సర్వైవర్ మోడెల్ పాస్ బుక్ ,పెన్షన్ పేమెంట్ ఆర్డర్, జంటగా భార్య,భర్తల ఫోటోలు దిగి రివైజడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ల కొరకు తాము వివరిగా పని చేసి దిగిపోయిన గని/విభాగంలో సంక్షేమ అధికారికి దరఖాస్తులు అందజేయాలని ప్రకటన విడుదల చేశారు. సుదూరప్రాంతాల్లో నివసిస్తున్న విశ్రాంత ఉద్యోగులు ప్రయాసపడి దరఖాస్తులు సమర్పించారు. !!సింగరేణి వ్యాప్తంగా ఎదురుచూపులు...సింగరేణి వ్యాప్తంగా దాదాపు 40,000 మంది విశ్రాంత ఉద్యోగులకు ఇంతవరకు రివైజడ్ పెన్షన్ ఆర్డర్లు పంపిణీ కాలేదు. కొన్ని ఏరియాల్లో త్వరితగతిన ఆర్ పిపిఒ లు చేరాయి. ఆర్ పిపిఒ లు అందని విశ్రాంత ఉద్యోగులు సీఎంపిఎఫ్ అధికారులను సంప్రదిస్తే విశ్రాంత ఉద్యోగుల దరఖాస్తుల డేటా మాకు అందలేదని, జనరల్ మేనేజర్ మేనేజర్ ఆఫీస్ ను సంప్రదిస్తే గనుల నుంచి మాకు రాలేదని, గని సంక్షేమ అధికారులను సంప్రదిస్తే మేము పంపామని ఒకరి పై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారు. ఇందుకు ఉదాహరణ గద్దం వెంకటేశ్వర్లు సిఎమ్ పీఎఫ్ నంబర్ బీ /7/158/76మైనింగ్ సర్దార్ గా భూపాల్ పల్లి ఏరియా లో కె.కె 5 గని లో పని చేసి జులై 2017 లో పదవి విరమణ పొందినాడు. ఇతను 2023 ఆగస్టులో రివైజడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కొరకు దరఖాస్తు చేసుకొని ఎదురు చూసి చూసి ఈ నెల 17 వ తేదీ మరల కేటీకే 5 గని సంక్షేమ అధికారి ఆఫీస్ కు వెళ్లి సంప్రదిస్తే అతను రెండు సంవత్సరాల క్రితం సమర్పించిన దరఖాస్తు దొరకటం లేదని, అందుకు మరల దరఖాస్తు చేసుకోవాలని చెప్పటంతో ఉసూరుమంటూ మరల దరఖాస్తు చేసుకున్నాడు. ఇలాంటి కేసులు సింగరేణి వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్నాయి. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన సింగరేణిలో క్షణాలలో ప్రతి పని పూర్తి కాబడుతుంది. విశ్రాంత ఉద్యోగుల సంబంధింత పని సంవత్సరాలు గడిచినను ఎదురుచూడటంలోనే కాలం గడపవలసిందేనా?విశ్రాంత ఉద్యోగిమరణాంతరం అతని జీవిత భాగస్వామి ఆమె వితంతువు పెన్షన్ కొరకు తల్లడిల్లవలసిందేనా?అని రిటైర్డ్ ఉద్యోగులు బాధ పడుతున్నారని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రఉప ప్రధాన కార్యదర్శి ఆకవందార్ వేణు మాధవ్, భూపాల్ పల్లి జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండేటి సమ్మయ్యలు ఆవేదన వ్యక్తపరిచారు

# పట్టణ పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోనీ పారిశుద్ధం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉన్నాయి.పలు కాలనీలలో సమస్యలు కంపు కొడుతున్న మున్సిపల్ అధికారులు దృష్టి సారించడం లేదని జాతీయ మాన హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు తాటికంటి రవికుమార్ ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య గారు హాజరై మాట్లాడడం జరిగింది. భూపాలపల్లి పట్టణంలోని విలీన గ్రామాలైనటువంటి జంగేడు,కాసింపల్లి, వేషాలపల్లి ,పుల్లూరి రామయ్యపల్లి ,కుందూరు పల్లి పెద్దకుంటపల్లి, గ్రామాలలో పారిశుధ్య పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నా చందాగా ఉన్నాయని అన్నారు . కాలనిలలో పిచ్చి మొక్కలు, చెత్త చెదారంతో నిండిపోయిన అధికారులు మొద్దు నిద్ర పోవడం సరైనటువంటి పద్ధతి కాదన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సరైనటువంటి సిబ్బంది లేక సమస్యలు తీవ్ర స్థాయికి చేరాయని అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో చెత్తను తీసుకుపోయేటువంటి చెత్త బండ్లు, ట్రాక్టర్లు చిన్నచిన్న రిపేర్లు ఉంటే వాటిని రిపేర్లు చేయించకుండా పక్కన పెట్టడం ఇది సరైనటువంటి పద్ధతి కాదని పేర్కొన్నారు. వాహనాలను పక్కన పెట్టడం ద్వారా తుప్పు పట్టి నష్టం జరిగే ప్రమాదం ఉన్నదని వెంటనే రిపేర్ లో ఉన్నటువంటి వాహనాలను తొందరగా రిపేర్ చేయించి వాడుకలోకి తీసుకురావాలి అని కోరారు. గ్రామాలలో మహిళలు ఎంతో ఘనంగా జరుపుకునేటువంటి సద్దుల బతుకమ్మ కార్యక్రమాల ప్రాంగణాలను ముందస్తుగానే ఏర్పాటు చేయాలని కోరారు. అంతేకాకుండా 30 వార్డులకు సరిపోయేంత పారిశుధ్య కార్మికులు లేరని కొత్తవారిని నియమించి ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పారిశుద్ధం లోపించడం వలన , కాల్వలలో బ్లీచింగ్ చల్లకపోవడం ,దోమల మందు ఫ్యాగింగ్ చేయకపోవడం వలన, కాలనీలలో కాలనీవాసులు తీవ్ర అనారోగ్యాలకు బలవుతున్నారని వారు పేర్కొన్నారు. వెంటనే కాలనీ సమస్యలను పరిష్కరించాలని దీనిపైన జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంత్రి రాకేష్ , సోషల్ మీడియా కన్వీనర్ అమృత అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు సంగం రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి జోగుల రాజు, జిల్లా సంయుక్త కార్యదర్శి శీలపాక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులను పరామర్శించిన శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ

భూపాలపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలోని కేటీకే5 ఇంక్లైన్ లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో అస్వస్థతకు గురై స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సింగరేణి కార్మికులు క్రాంతి కుమార్, రఘును శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి పరామర్శించి, ప్రమాద వివరాలను తెలుసుకున్నారు.. ఆరోగ్య పరిస్థితిని వాకబు చేసి, సంబంధిత వైద్యులతో మాట్లాడారు. వారి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ బండారి సంపూర్ణ రవి, ముద్దసాని కిరణ్, అగుర్ల శ్రీనివాస్, అరిగె సుధాకర్, వెంకటేష్, రంజిత్ గౌడ్, జెట్టి కిరణ్, అనిల్, గుజ్జేటి రమేష్ తదితరులు ఉన్నారు..



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# శ్వేతావరాహ లక్ష్మీ మాత ఆలయంలో చండీ హోమం

రేగొండ సెప్టెంబరు 22 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని శ్వేత వరాహ లక్ష్మీ మాత ఆలయంలో ఉపాసకులు వేణు ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. సోమవారం ఆలయంలోని అమ్మవారిని వైభవంగా పులతో అలంకరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల భక్తులు భవాని మాత దీక్షను చేపట్టారు. అనంతరం హోమ గుండాన్ని ప్రత్యేకంగా ముగ్గులతో పూలతో అలంకరించారు. అమ్మవారి మంత్రోచ్ఛరనాలతో , సుగంధ ద్రవ్యాలను హోమ గుండాలను హోమంలో వేస్తూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నిషిదర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పున్నం రవి, మైస భిక్షపతి, గండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసంతో కార్మికుల లాభాల తగ్గింపు... !!

## కాంగ్రెస్ మోసాన్ని ముందే పసిగట్టిన బి ఎం ఎస్!!

## రేవంత్ రెడ్డి కి లొంగిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు

భూపాలపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



సింగరేణిలో కార్మికులకు లాభాల వాటా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి మోసం చేసిందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బి ఎం ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ఆరోపించారు భూపాలపల్లి పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి 202425 సంవత్సరానికి 69.01 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన సింగరేణి కార్మికుల చమట చుక్కలు రూ 6,394 కోట్లు నికర లాభాలు వచ్చాయి. ఈరోజు ప్రకటించిన ప్రకారం చూస్తే ఒక్కో కార్మికునికి 2 లక్షలు వస్తున్నాయంటే, మొత్తం 819 కోట్లను మాత్రమే 34!! శాతం లాభంగా ప్రకటించారు. గత సంవత్సరం రూ:2360 కోట్ల లాభాలు చూపిస్తూ మిగిలిన వాస్తవ లాభాలను దాచేస్తున్నారు. నిజానికి నికర లాభాలు 6394 కోట్లు వస్తే, అందులో 4034 కోట్లను సంస్థ అభివృద్ధి పేరిట పక్కన పెట్టారు. 6394 కోట్లలో కేవలం 819 కోట్లు కార్మికులకు పంచడం కేవలం 12.8!! మాత్రమే కార్మికుల వాట ఇస్తున్నారు. సింగరేణి కార్మికులను మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ కు లొంగిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఒక్కటై కార్మికులను నమ్మించిన మోసం చేసారు. మరోసారి సింగరేణి కార్మికులను మభ్యపెట్టి, వారి కష్టార్జితాన్ని ప్రభుత్వం సింగరేణి సంస్థ అభివృద్ధి పేరిట వందల, వేల కోట్లను అభివృద్ధి భుటి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి రాజకీయ కనుసన్నల్లో సింగరేణి నిధుల మళ్లింపుతో భారిగా కార్మికుల లాభాల వాటా తగ్గించారు. సింగరేణి కార్మికులు మేల్కొని లాభాల పంపిణీ లో ప్రభుత్వానికి,లొంగి పోయి కార్మికులకు అన్యాయం చేసిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను కార్మికులు నిలదీయాలని కోరుతున్నాం. ఈ సమావేశంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ వెలబోయిన సుజాథర్, పంద్రాల మల్లేష్, రాసకట్ల నర్సింగరావు, కొత్తూరు మల్లేష్, కదారి శంకర్ బత్తుల స్వామి , తాండ్ర మొగిలి, ఒరం లక్ష్మణ్, కే భాస్కర్ , ఎండి యూసఫ్, పని రమేష్, పునీత్ రావ్, చిట్యాల ప్రవీణ్, అడపరాజు, నందన బోయిన రాజు, సారా శ్రీనివాస్, ఓ రామచందర్, అన్నం శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్ల నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



జాతీయ రోడ్ల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి ఈ నెలాఖరులోపు పూర్తిచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అన్ని జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడుతూ దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలన్నారు. కోర్టుకేసులు ఉన్న భూములకు సంబందించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలన్నారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి భూములు సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని జిల్లా వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తామన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెర్కొన్నారు. ఈ వీడియె కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, డిఎఫ్ఓ బి.విశాల్, అధనపు కలెక్టర్ కె.అనిల్‌కుమార్, ఆర్డీవోలు గణేష్, కృష్ణవేణి, ఎలక్ట్రిసిటి, ఫారెస్ట్, నేషనల్ హైవే అథారిటి, మైనింగ్ సంబందిత సిబ్బంది పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ

**బయ్యారం,సెప్టెంబర్22,ప్రభాతవార్త:**



తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని గుడిపెల్లి రమేష్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం జరిగిన ఎంగిలిపూల బతుకమ్మతో వేడుకలు మొదలై సోమవారం అటుకుల బతుకమ్మ ఆశ్వయుజ శుద్ధ పాడ్యమిలో జరుపుకున్నారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారుచేసి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా గుడిపెల్లి లావణ్య మాట్లాడుతూ బతుకమ్మ అంటేనే తెలంగాణ వాసులకు ప్రత్యేకమైన పండుగ అన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజించే ఏకైక పండుగ ఒక్క తెలంగాణలోనే కనిపిస్తుందన్నారు. ఎంతో విశిష్ట ఉన్న బతుకమ్మ సంబరాలు ఐక్యత స్ఫూర్తిని చాటేలా అన్నివర్గాల వారు జరుపుకోవాలని ఈ తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కోరారు.

## విద్యార్థులు ఇష్టపడి చదువాలి

**-న్యాయవాది వై సి మల్లారెడ్డి**

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్22,ప్రభాతవార్త:**



విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువాలని అప్పుడే ఆ చదువుల సారంశం జీవితాంతం గుర్తుంటుందని మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాది వై సి మల్లారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలుర వసతిగృహంలో నిర్వహించిన న్యాయ చైతన్య సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశతో క్రమశిక్షణతో మెలుగుతూ చదువుకోవాలని, ఇతర వ్యాపకాలపై దృష్టి పెట్టరాదని సూచించారు. విద్య ఉంటేనే సమాజంలో విలువ ఉంటుందని, భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులు, విధులు న్యాయసేవాధికార సంస్థ చట్టం ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. అనంతరం న్యాయ సేవాధికార సంస్థ బాలకార్మిక వ్యవస్థపై రూపొందించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బాలల వసతిగృహ సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మాణానికి నోచుకోని ఇందిరమ్మ ఇల్లును కలెక్టర్ దత్తత తీసుకోవాలి

**గార్ల,సెప్టెంబర్22,ప్రభాతవార్త:**

గత మూడు నెలలుగా గార్ల మండలంలో మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరై నిర్మాణాలు వేగవంతంగా అవుతున్నాయి. సోమవారం విశ్వ సమాజం వ్యవస్థాపకులు జంపాల విశ్వ మాట్లాడుతూ మండలేకంద్రంలోని పుట్టకోట బజార్‌లో అత్యంత పేదరికంలో ఉన్న మస్నాప్రసాద్ కుటుంబానికి మొదటి విడుతలో ఇందిరమ్మ ఇల్లు మంజురైందని, ముందస్తు పెట్టుబడి పెట్టి ఇల్లు నిర్మించడానికి అతనికి ఆర్థిక స్థోమత లేదన్నారు. మండలస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లోపం, గృహనిర్మాణ కాంట్రాక్టర్ల సహకారం లేకపోవడంతో ముగ్గుపోసి వదిలేశారు. ప్రస్తుతం అతనికి ఇల్లు లేక నాలుగు రేకులు వేసుకొని చుట్టూ డేరాలు కట్టుకొని నివసిస్తున్నాడు. అతనికి ఒక చెల్లి మాత్రమే ఉంది. మస్నాప్రసాద్ ఉన్నత చదువులు చదవినప్పటికీ ఉద్యోగం లేక కులవృత్తి అయిన మేదర పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. మండలస్థాయి అధికారులను కలసి స్వయంగా విన్నవించిన ఫలితం లేదన్నారు. మస్నా ప్రసాద్‌కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టి పూర్తి చేసేలా సంబందిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నట్లు తెలిపారు.



## దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టతో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

**గార్ల,సెప్టెంబర్22,ప్రభాతవార్త:**



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అశ్వాయుజ శుద్ధ పాడ్యమి సోమవారం మండలంలోని పలు గ్రామాల్లోని మండపాల్లో భవాని అమ్మవారి మాలాధారణ స్వాముల సమక్షంలో వేదపండితులు వేదమంత్రాలు వల్లేవేస్తూ దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలకేంద్రంలోని శివాలయం వీది ఏవిఆర్ ఫంక్షన్‌హాల్ సమీపంలో, వర్తకసంఘం భవనం, కొలిమికొట్టం వీది, మర్రిగూడెం, పూమయతండా, గోపాలపురం, పినిరెడ్డిగూడెం, పోచారం, కిష్టాపురం తదితర గ్రామాల్లో అమ్మవారి మండపాల్లో అమ్మవారి విగ్రహ కలస్థాపన, గణపతిపూజ, పుణ్యాహావచనం, అఖండజ్యోతి, మండపారాధన, దీక్ష కంకణాధారణ, అష్టోత్తర సహస్రానామ రచనలతో నిష్టగా పూజలు నిర్వహించగా శ్రీబాల త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి మాలాధారణ స్వాములు నిష్టగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి మాలాధారణ స్వాములు, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్22,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ పట్టణంలో సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి పార్టీ ఆధ్వరంలో సోమవారం విలీన సభ పోస్టర్‌ను ఆవిష్కరించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24న జిల్లాలోని బయ్యారం మండలకేంద్రంలోని గాంధీసెంటర్‌లో పార్టీల విలీన సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విప్లవ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశ ప్రధాని మోడీ, అమిత్‌షాలు ఆపరేషన్ కగార్ పేరుతో సృష్టిస్తున్న మారణహోమాన్ని తక్షణమే నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు సట్ట యాకయ్య, వీరన్న, వెంకన్న, రమ పాల్గొన్నారు.

# ఉగ్గంపల్లిలో ప్రాథమిక వైద్య శిభిరం ఏర్పాటు

**-స్వస్థ్ నారీ శషక్త్ పరివార్ అభియాన్ ప్రొగ్రాం నిర్వహణ**

**చిన్నగూడూరు,సెప్టెంబర్22,ప్రభాతవార్త:**



మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమవారం వైద్యఆరోగ్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరానికి హాజరైన జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళా రోగులను ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలను, శిశువులను ఆయా విభాగాల్లో అనుభవం కలిగిన వైద్యులతో పరీక్షించి తగిన మందులు అందజేయడం జరిగిందన్నారు. మహిళలకు రొమ్ము, గర్భాశయ, క్యాన్సర్ పరీక్షలతో పాటు ఆరోగ్య సేవలు సులభంగా అందేలా చేయడం ద్వారా ముందుగానే వ్యాదులను గుర్తించి తగు చికిత్సలు చేసుకోవడం ద్వారా మాతృ మరణాలు తగ్గించవచ్చన్నారు. ఆరోగ్యవంతమైన జీవనశైలి గురించి పలు సూచనలు చేశారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్ ప్రవీణ్, సివిల్ సర్జన్ సురేందర్‌నాయక్, ఫిజిషియన్ ప్రజ్ఞారెడ్డి, గైనకాలజిస్ట్ కీర్తిప్రియ, ఈఎన్‌టి రాజేష్, సిహెచ్‌వో వలియుద్దిన్, నర్సింగ్ ఆఫీసర్ మాధవి, హెచ్.వి రాధాకుమారి, ఎంఎల్‌హెచ్‌పి సుమలత, తార, ల్యాబ్ టెక్నిషియన్ బిచ్చా, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మహిళ మృతి

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్22,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నల్లెల గ్రామానికి చెందిన మహిళ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బందువులు ఆదివారం రాత్రి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో వైద్య సిబ్బంది సిపిఆర్ చేసినా ఫలితం లేకపోయిందని గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు తెలిపారు.



## సీజనల్ వ్యాధులపై అవగాహన అవసరం

నెల్లికుదురు,సెప్టెంబర్ 22,ప్రభాత వా

ఎన్ఎసెస్ వాలంటీర్లు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల జంతు శాస్త్ర అధ్యాపకుడు పెద్దూరి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని రామన్నగూడెంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన



ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం 3వ రోజున సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఉదయం 6:30 నుండి 7:30 గంటల వరకు వాలంటీర్లు వ్యాయామం చేశారు. అనంతరం 9 నుండి 11:30 గంటల వరకు గ్రామంలోని ప్రధాన వీధుల వెంబడి మరియు బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్ళముక్కలను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో జంతు శాస్త్ర అధ్యాపకుడు వెంకటే శ్వర్లు మాట్లాడుతూ నీరు నిల్వ ఉండడం వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, బోదకాలు వంటి వ్యాధులను కలగజేసే దోమలు పెరుగుతాయని కావున నీటి నిల్వలను లేకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పరచడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. వాలంటీర్లు సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకొని ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఐశ్వర్య, నవ్య, సంగీత, యమున, అఖిల, పవన్, అఖిల్, చరణ్, నవీన్, విశాల్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సమస్యలను పరిష్కరించాలని : సిపిఎం

నెల్లికుదురు,సెప్టెంబర్ 22,ప్రభాత వా

మండలంలోని నేనాల గ్రామ శాఖ ఆధ్వర్యంలో నేనాల గ్రామ పంచాయతీ పరిధిలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం పార్టీ నైనాల గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి గడ్డి అశోక్ కు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం



సమర్పించినారు. ఈ సందర్భంగాసిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సమీపం నుండి వెంకటేశ్వర స్వామి వైపు వెళ్లే అంతర్గత రోడ్డు పూర్తిగా వర్షాకాలంలో మునిగిపోయి కుంటలా ఏర్పడటంతో సిసి రోడ్లు మట్టి కూపంగ మారి బాటాచారులకు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. నీటి సరఫరా లీకేజీ పైపు లైన్ లీకేజీలను వెంటనే మరమ్మతు చేయించాలని, బతుకమ్మ స్థలం నుండి కట్ట క్రింది నుండి ఒకటవ తూమువరకు పాత దారిని సమానంగా చేసి సీసీ రోడ్డు నిర్మించి శాశ్వత బతుకమ్మ స్థలాన్ని ఏర్పాటు చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బాణాల యాకన్న నరసయ్య శ్రీనివాస్ గుట్టయ్య సురేష్ నరసింహాచారి వెంకన్న కొమురయ్య బిక్షం ఉపేందర్ అనిల్ సమ్మయ్య పుల్లయ్య వీరస్వామి బత్తిని వెంకన్న మొదలగున వారు పాల్గొన్నారు

## మామిడి తోటల మేలైన యాజమాన్య పద్ధతులు

నెల్లికుదురు, సెప్టెంబర్ 19,ప్రభాతవా

బ్సోర్లు, బావులు కింద ఆయిల్ పామ్, ఉద్యాన, మల్బరీ, కూరగాయలు,మునగ వంటి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగుతో రైతులకు మేలు జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి టి. విజయపాల్ రెడ్డి, రైతులు తాళ్ళ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తిలో జిల్లాస్థాయి వాలీబాల్ క్రీడలు

ఇనుగుర్తి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన వాలీబాల్ క్రీడా గురువు కందునూరి కొమురయ్య వారి స్మారకార్థం నెలకొల్పిన అభినవ ద్రోణాచార్య కందునూరి కొమురయ్య మెమోరియల్ ద్వారా సెప్టెంబర్ 28వ తేదీన జిల్లాస్థాయి ఒకరోజు వాలీబాల్ పోటీలు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహక పీడి బొబ్బిలి వెంకటరెడ్డి తెలిపారు



ఈ సందర్భంగా వారు సోమవారం మాట్లాడుతూ ఈ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన పురుషుల జట్టు మొదటి బహుమతిగా పదివే లు,రెండవ బహుమతి ఐదు వేలు,మూడవ బహుమతి మూడువేల రూపాయలు అలాగే మహిళల జట్టుకు మొదటి బహుమతిగా నాలుగు వేలు, రెండవ బహుమతిగా రెండు వేల రూపాయలు ప్రైజ్ మనీ గా ఇవ్వడం జరుగుతుందని ఇవే కాకుండా క్రీడలలో పాల్గొన్న ప్రతి క్రీడాకారులకు ప్రయాణ చార్జీలు భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందని ఆయా మండలంలోని క్రీడాకారులు వారి మండలానికే ప్రాతినిధ్యం వహించాలని వేరొక మండలం తరఫున క్రీడలలో పాల్గొనడానికి అవకాశం లేదని సెప్టెంబర్ 28వ తారీకు ఉదయం 8 గంటల వరకు జడ్.పి.హెచ్.ఎస్ ఇనుగుర్తి కళాశాలలో ఉండాలని అలాగే ఈ పోటీలకు పిడి ప్రణయ్, కే గీత,ఎంపైర్లుగా వ్యవహరిస్తారని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలనే తపనతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు

## ప్రతిభకు అంగవైకల్యం అడ్డు కాదు

నర్సింహుల పేట సెప్టెంబర్ 22 ప్రభాత వార్త

మండలంలోని జగ్గుతండా గ్రామ పంచాయతీకి చెందిన అజ్మీర నరహరి పుట్టుకతోనే అంగవైకల్యుడుడు అయినప్పటికీ నిరాశ పడకుండా సాటివారితో తక్కువ కాదని గత ఆరు సంవత్సరాల నుండి దివ్యాంగుల విభాగంలో జాతీయస్థాయిలో పారాత్రోబాల్, వాలీబాల్, క్రికెట్, తదితర ఆటలలో తన ప్రతిభను కనబరుస్తూ వస్తున్నారు. ఇటలీవల పారా త్రో బాల్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన పారాత్రోబాల్ ఉత్తమమైన ప్రతిభను కనబరుస్తూ 8122025 నుండి 10 122025 అంతర్జాతీయ స్థాయిలో ఇండోర్ స్టేడియం రత్నపుర శ్రీలంక లో ఆడుటకు ఎంపిక కావడం జరిగింది. అంతర్జాతీయ స్థాయిలో మరింత ఉత్తమమైన ప్రదర్శన కనబరుస్తానికి ఆర్థికంగా లేకపోవడంతో ఇంకా ముందుకు కొనసాగలేకపోతున్నానని తమకు ఆర్థికంగా సహకారం అందిస్తే అంతర్జాతీయ స్థాయిలో రాణించగలుగుతానని ఆయన అన్నారు .





# తొర్రూరు వార్త

## ఆయిల్ ఫామ్ పంట సాగుతో అధిక లాభాలు

నరసింహుల పేట సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు అధిక లాభాలు సాధించవచ్చునని జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న అన్నారు



సోమవారం మండల కేంద్రంలోని ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి అనంతరం రైతులు సాగుచేసిన ఆయిల్పాం పంటలను పరిశీలించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పండుగ సాగు కోసం సబ్సిడీ అందించడం జరుగుతుందని ఆయిల్ ఫామ్ పంట తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించవచ్చునని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫీల్డ్ అధికారులు అనిల్ అఖిల్ రంజిత్ రాజకుమార్ హెచ్ఈఓ విజయపాల్ రెడ్డి జెడిసిఓ ప్రసాద్ రైతులు సోమిరెడ్డి చంద్రారెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా దేవీ శరన్నవరాత్రులు ప్రారంభం..

మహదేవపూర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

సోమవారం నుండి అక్టోబర్ 2వ తేదీ గురువారం వరకు దేవీ శరన్నవరాత్రుల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎస్.మహేష్ సోమవారం తెలిపారు. ఉదయం 6గంటలకు శుభానంద, సరస్వతి అమ్మవార్లకు పూర్ణాభిషేకం, ఉదయం 10:30గంటలకు గణపతి పూజ స్వస్తి పుణ్యాహవచనము, అఖండ దీపారాధన, ధీక్షా వస్త్రధారణ రక్షాబంధనము, సాయంత్రం 4గంటలకు గణపతి నవగ్రహా నమక చమక పంచసూక్త మూలమంత్ర చండీ హవన కార్యక్రమాన్ని అర్చక స్వాములు నిర్వహించినట్లు తెలిపారు. రాత్రి 7:30గంటల నుండి భజన కార్యక్రమం చతుర్వే సేవలు హరతి మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. పెండ్యాల జయంతి-కృష్ణమూర్తి దంపతులు సోమవారం శుభానంద దేవి అమ్మవారి అలంకరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాణాధికారి ఎస్.మహేష్, గ్రామస్థులు, భక్తులు, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో కొలువు ధీరిన అమ్మవారు..

### -బాల త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు

మహదేవపూర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంలో సోమవారం నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు దేవి శరన్నవరాత్రులు నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈఓ ఎస్.మహేష్ తెలిపారు. సోమవారం ఉదయం 6గంటలకు శుభానంద, సరస్వతి అమ్మవార్లకు పూర్ణాభిషేకం, ఉదయం 10:30గంటలకు గణపతి పూజ స్వస్తి పుణ్యాహవచనము, అఖండ దీపారాధన, ధీక్షా వస్త్రధారణ, రక్షాబంధనము, సాయంత్రం 4గంటలకు గణపతి నవగ్రహా నమక చమక పంచసూక్త మూలమంత్ర ఛండీ హవన కార్యక్రమాన్ని అర్చక స్వాములు నిర్వహించారు. సోమవారం అ మ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్.మహేష్, గ్రామస్థులు, భక్తులు, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.




## బాలత్రిపురసుందరిగా పూజలందుకున్న అమ్మవారు

### ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

*గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*

మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు మొదలుపెట్టారు. ఈ ఉత్సవాలను వచ్చే నెల 2న జరిగే విజయదశమి వరకు నిర్వహించనున్నారు. కాగా తొలిరోజు బాలత్రిపురసుందరిగా అమ్మవారు భక్తుల పూజలందుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా గూడూరులోని సనాతన శివాలయంలో సహజసిద్ధంగా ఏకశిలపై వెలసి ఉన్న అమ్మవారిని లేత గులాబి రంగు వస్త్రాలతో బాలాత్రిపురసుందరిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని నర్సంపేట ప్రధాన రహదారిపై బేకరి యజమాని హరీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వేదిక వద్ద భక్తులు అమ్మవారి దీక్షను తీసుకున్నారు. ఘనంగా పూజలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు, తీగలవేణి గ్రామాలలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజలు ప్రారంభించారు. నాయకపల్లి గ్రామంలో తొలిసారిగా ఉత్సవాల నిర్వహణకు శ్రీకారం చుట్టిన భక్తులు అక్కడి రామాలయ ప్రాంగణంలో దుర్గామాత విగ్రహం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. గూడూరులోని సాయిబాబా మందిరంలో కూడా ప్రతి యేడు నిర్వహించినట్లుగానే ఈ సంవత్సరం కూడా అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.



## గూడూరు,లో ఆది కర్మయోగి శిక్షణా శిబిరం

*గూడూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*

కేంద్ర గిరిజన మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల స్థాయిలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభించిన ఈ శిబిరంలో మండలంలో గుర్తించిన 12 గ్రామాలకు చెందిన వివిధ శాఖల గ్రామస్థాయి ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రవికుమార్ మాట్లాడుతూ ఆదివాసీ గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. గ్రామస్థాయిలో పని చేసే వివిధ ప్రభుత్వ శాఖలు సమిష్టిగా ముందుకు వెళ్లి గిరిజన తండాలు, గుడాల అభివృద్ధికి కింది స్థాయి నుండి పాటుపడే విధంగా కార్యక్రమాన్ని రూపకల్పన చేసారన్నారు. మండలంలోని గుండెంగ, పొనుగోడు, తీగలవేణి, అపరాజుపల్లి, కొల్లాపురం, బొద్దుగొండ, మచ్చర్ల, ఊట్ల, మట్టెవాడ, కోబల్‌తండా, దామరవంచ, గోవిందాపురం గ్రామాలలో ఈ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎంపిక చేయగా ఆయా గ్రామాలకు చెందిన వివిధ శాఖల గ్రామస్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదన్నారు. ఈ శిబిరంలో అటవీ, ఐకెపి, గిరిజనసంక్షేమశాఖ, ఐసిడిఎస్ అధికారులు చిట్టిబాబు, వీరయ్య, శ్రీకాంత్, కళావతి పాల్గొన్నారు.

## అంజన్న గుంపులో దుర్గామాత పూజలు

*గంగారం సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

మండలంలోని జంగాలపల్లి శివారు అంజన్న గుంపులో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం దుర్గామాత విగ్రహాన్ని



ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలో గంగారం ఎస్ ఐ రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ఉత్సవాలు నిర్వహిస్తున్న కొమరం భీం యూత్ సభ్యులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని, ఎలాంటి చెడు అలవాట్ల వైపు వెళ్ళొద్దని కోరారు. కార్యక్రమంలో గ్రామ పటేల్ దనసరి సారయ్య, అల్లెం శివకృష్ణ, గ్రామ పెద్దలు కేశవరావు, సమ్మయ్య, యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### -కొయ్యూర్ ఎస్సై వడ్లకొండ నరేష్

### -పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు..

### -29,300నగదు, 3ద్విచక్ర వాహనాలు, 6మొబైల్ ఫోన్లు సీజ్

*మల్హర్‌రావు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు కొయ్యూరు ఎస్సై వడ్లకొండ నరేష్, ఎస్సై-2 రాజన్ సిబ్బందితో కలిసి పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 29,300 నగదును, మూడు ద్విచక్ర వాహనాలను, ఆరు మొబైల్ ఫోన్‌లను సీజ్ చేసి వారిపై



కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పత్తికి మద్దతు ధర నిర్ణయించి అమలు చేయాలి

*గంగారం సెప్టెంబర్ 22 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధర క్వింటాకు రూ.10,075లు నిర్ణయించి అమలు చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రభాకర్ డిమాండ్ చేశారు. గంగారంలో సోమవారం తహసీల్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమెరికా, ఇంగ్లాండ్ దేశాలతో చేసుకున్న వాణిజ్య



ఒప్పందాల వల్ల పత్తి దిగుమతి పై 11 శాతం సుంకాన్ని రద్దు చేశారని, ఇది భారత పత్తి రైతులకు ఉరితాడుల మారుతుందన్నారు. ఇప్పటికే పత్తి పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర లభించక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే విదేశాల నుండి ప్రతి దిగుమతులు పెరిగితే పత్తి రైతాంగం మరింత సంక్షోభంలోకి కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు. మద్దతు ధరను అన్ని పంటలకు నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు అతివృష్టి వరదల వల్ల నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంటలన్నింటికీ ఫసల్ బీమా యోజన వర్తింపజేస్తూ ప్రీమియాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐయుకేఎస్ మండల నాయకులు జజ్జరీ రాము సిద్దబోయిన రాము జజ్జర సురేందర్ లక్ష్మయ్య వెంకటయ్య, పూనెం రవి కుమార్ పాల్గొన్నారు.

## యూరియా కొరతను సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు

### -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*సంగెం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త*

యూరియా కొరతను సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. సోమవారం రోజున ఎమ్మెల్యే తమ నివాసంలో గీసుగొండ, సంగెం, ఖిలావరంగల్ మండలాల వ్యవసాయ అధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో తలెత్తుతున్న యూరియా కొరతపై వ్యవసాయ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే కాకుండా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతను సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులకు యూరియా కొరత తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడుతూ ప్రతి రైతుకు యూరియా అందేలా చూడాలని, తెలంగాణ రాష్ట్రానికి రైతులకు సరిపడ యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని, సరఫరా పంపిణీపై పూర్తిగా పర్యవేక్షణ చేసి మధ్యదళారుల అక్రమ రవాణా లాంటి సమస్యలు రాకుండా వ్యవసాయ సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వారికి సూచించారు. రాబోయే రబీ పంటలకు ముందే రైతులకు నియోజకవర్గాల వారిగా ఆయా మండలాల పరిధిలోని రైతు వేదిక క్లస్టర్ గ్రామాల మండలాల పరిధిలో గల గ్రామాల్లో రైతు వేదిక క్లస్టర్‌లలోని గ్రామాల వారిగా రైతు సమావేశాలు నిర్వహిస్తూ రైతులకు నానో యూరియాపై ఉన్న అనుమానాస్పద భావాలు పూర్తిగా తొలగి పోయేలా వారికి క్షుణ్ణంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించాల్సిన అవసరం అధికారులకు ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో యూరియా కొరతతో రైతులు నరకయాతన అనుభవించలేదా అది మరిచిపోయి ఇప్పుడు రాష్ట్రంలో బిఆర్ఎస్ నాయకులు రైతులపై కపట ప్రేమ వలక పోస్తూ వారిని అడ్డుపెట్టుకొని ధర్నాలతో రాజకీయం చేయడం సిగ్గుచేటు అనిపిస్తలేదా అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరంగా దుష్ప్రచారం చేయడం మానుకోవాలని ఆయన హెచ్చరికగా చెప్పారు. అనంతరం సంగెం మండల పరిధిలోని లోహిత గ్రామంలో పడేటువంటి గ్రామంలో నూతనంగా నిర్మాణం గావించబడిన శబానా మిల్‌టెక్ రైస్‌మిల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు ఉత్పత్తి చేసిన వరి ధాన్యానికి మంచి ధర పలికేందుకు రైస్‌మిల్లులు కీలక పాత్ర పోషిస్తాయని గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఇలాంటి పరిశ్రమలు ముందంజలో ఉండాలని రైతులకు నాణ్యతమైన వడ్లు ఆడించి బియ్యం అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, ఎనుమాముల మార్కెట్‌డైరెక్టర్ అచ్చనాగరాజు, వరంగల్ జిల్లాకాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండేటి కొమురారెడ్డి, గీసుగొండ మండల మాజీ ఎంపిపి భీమగాని సౌజన్య, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కందకట్ల నరహరి, కాపులకనపర్తి సొసైటి డైరెక్టర్ దొమ్మటి సంపత్‌గౌడ్, కాగితాల జగన్నాథచారి, రైస్‌మిల్ యజమానులు అల్లావోద్దీన్, షఫియోద్దీన్, ఎండి.నిజాంపాషా, సంగెం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.పాషా, ఆయా మండలాల, గ్రామాల ఫర్టిలైజర్ డీలర్లు రైతులు, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నేడే సీఎం మేడారంలో పర్యటన

**ఏర్పాట్లను పరశీలించిన మంత్రి సీతక్క,కలెక్టర్ ,ఎస్పీ**

**గద్దెలచుట్టు, కమాండ్ కంట్రోల్ రూం ఆవరణ పరశీలన,,**

**ఏర్పాట్లు ఉట్టిపడేలా ఉండాలని ఆదేశాలు,,**

**స్వాతగతోరణం ఉట్టిపడు విధంగా ఉండాలె,,**

**కడుజాగ్రత్తలు పాటించాలని, తేడా వస్తె కన్నెర్ర చేస్తారు,,**

**కలెక్టర్,, ఎస్పీ మంత్రితో చర్చించిన శిశు,పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

మేడారం ప్రభాతవార్త 22



పరిశీలించుటకు నేడే రాష్ట్రముఖ్యమంత్రి మేడారానికు వస్తున్నారు. ఆయాశాఖల అదికారులు చేట్టెపనులను పరశీలించ నున్నారు. సి ఎం మంగళవారం రానున్న సందరంబంగా పరశీలించి శంఖుస్తాపన చేసెపనులను మేడారానికి చేర్చెవిధంగా ఆయాశాఖల అధికారులు నిమగ్నమయి ఉన్నారు. గద్దెలవెనుకవైపున టెంట్ వలె ఉండె అల్యూమినియం గూండారాజ్ ఏర్పాటుచేయించారు.. అంతెకాకుండా కమాండ్ కంట్రోల్ భవనం పరిసరాల్లో చేసె ఏర్పాట్లను ఎస్పీ శబరీష్ ,కలెక్టర్ లు మంత్రితో చర్చించారు. సోమవారం సాయంత్రం మేడారం చేరుకున్న ఈ ముగ్గరు ముఖ్యులు పలు అంశాలపై చర్చించారు.

**పూజారులతో చర్చించె**

గద్దెల ఆదునీకరణ పనులపై పూజారులతో



మహాజాతరకు చేపట్టె పనులను చర్చించారు పూజారుల సంఘం అద్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆద్వర్యంలో పూజారులను పలువిషయాలను అడిగారు. గద్దెలవనుల్లో ఎలాంటివి కొత్తమార్పులు లేవని మీసూచనల మేరకె పనులు ఆర్కేయలజి డిజైన్ చేస్తారని మంత్రితెలిపారు. అందుకు పూజారులు అంగీకరించారు. ఈక్రమంలో అందరు సంతోషం వ్యక్తం చేశారు. ప్రాదాన్యత సంతరించుకుంది. ..

**పటిష్టబందోబస్తు**

మేడారం లోని గద్దెల చుట్టు ఆవరణ అంతా బ్లాక్ కమాండోలు మొహరించాయి పెద్దమొత్తంలో ఆవరించాడం విశేషంగా ఉంది సి ఎం కార్యాలయం నుంచి ఇంటలిజెన్స్ పెద్దాపీసర్ ఈవిదమైన చర్యలుచేపట్టి ఉంటారని అంటున్నారు ఏది ఏమైనప్పటికి పోలీసుల గుప్పిట్లోకి వచ్చించింది. ఊపిరిమెసల కుండా పోలీసుమయంగా మారింది. అంతెకాకుండా హెలిప్యాడ్ వద్దకూడ భద్రతా ఏర్పాట్లను బ్లాక్ కమెండోలు పరశీలించారు. ఈకార్యక్రమంలో ఆయశాఖల అదికారులు డి పి ఆర్ ఓ ,ఏలూరు నాగారం ఏ ఎస్ పి ,ములుగు



డి ఎస్ పి ,అదనపుకలెక్టర్ ,యంచాయితీ సంస్తకలెక్టర్ ,తహశీల్దార్ ,పస్రా సి ఐ ,తాడ్వాయి ఎస్సై, కాంగ్రేసు పార్టీజిల్లా అద్యక్షులు పైడాకుల అశోక్ ,గ్రంథాలయ చైర్మెన్ ,మార్కెట్ కమిటి చైర్ పర్సన్ కళ్యాణి, మండలపార్టి అద్యక్షుడు బొల్లుదేవెందర్, సాకార సంఘంగం చైర్మెన్ పులిసంపత్ ,,బత్తినిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భౌతికంగా లేకపోయినా ప్రజల మనసుల్లో నిలిచిన మహానేత

**-పదవి లేకున్నా ప్రజల మన్ననలుపొందిన ప్రజా నాయకుడు**


**-ఆయన చేసిన సేవలు మరువలేనివి**

**-వారి చిరునవ్వే కార్యకర్తలకు కొండంత అండ**

**-నేడు నూకల నరేష్‌రెడ్డి విగ్రహావిష్కరణ**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

ఎలాంటి పదవి ఆశించకుండా అనేక మంది ప్రజల మన్ననలు పొందిన ప్రజా నాయకుడు నేడు భౌతికంగా లేకపోయినా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారు. అలాంటి మహానేత ప్రథమ వర్ధంతి సందర్భంగా నూకల నరేష్‌రెడ్డి విగ్రహాన్ని తన స్వగ్రామం పురుషోత్తమాయగూడెంలోని వ్యవసాయ క్షేత్రం ఏరువాకలో మాజీ ఎంపి ఆర్.సురేందర్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. పదవులను ఆశించకుండా నియోజకవర్గమే కాకుండా జిల్లా, ఇతర జిల్లాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. కార్యకర్తలకు అండదండగా ఉంటూ ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానంటూ వారి సమస్యలు పరిష్కారమయ్యే దిశగా కృషిచేసేవారు. ప్రతి ఒక్కరికి ఆప్యాయంగా పలకరిస్తూ చిరనవ్వుతో వారి అభిమానాన్ని చురగొన్నాడు. వారి రాజకీయ జీవిత చరిత్రలో ఎన్నో ఒడిదొడుకులను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడి వారికి ఎదోవిదంగా మేలు చేయాలనే తపన వారిలో కనబడేదని పలువురు తెలుపుతున్నారు. పేద ప్రజలకు సహాయం చేయాలనే తపనతో స్వయంగా స్నేహయూత్ స్థాపించి యువకులను ప్రోత్సహిస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. బీదల పిల్లలకు పై చదువులకు కావాల్సిన సదుపాయాలను సమకూర్చడంతో పాటు క్రీడలపై మక్కువ ఉన్న యువకులను ప్రోత్సహించి అనేకమందిని వివిధ క్రీడల్లో రాణించే విధంగా వెన్నుదన్నుగా నిలిచారని పలువురు క్రీడాకారులు ఈ



సందర్భంగా గుర్తుచేసుకుంటున్నారు. తన స్వగ్రామం పురుషోత్తమా యగూడెంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ జిల్లా ప్రజల శ్రేయస్సు కోరే మహానాయకుడని పలువురు కొనియాడుతున్నారు. జిల్లాలో జరిగే ఏ ఎన్నిక అయినా అభ్యర్థులు గెలువడంలో నరేష్‌రెడ్డి కృషి ఉండేదని పలువురు రాజకీయ నాయకులు చెబుతున్నారు. ఇలాంటి మహానేత నేడు మన మద్యలో లేకపోవడం అత్యంత బాధాకరం అని, జిల్లా రాజకీయాల్లో కాకుండా తెలంగాణ రాష్ట్రానికే తీరని లోటని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**-తండ్రికి తగ్గ తనయుడు అభినవ్‌రెడ్డి:**

నరేష్‌రెడ్డి లేని లోటును తన కుమారుడు నూకల అభినవ్‌రెడ్డి భర్తీ చేస్తాడని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అభినవ్ రెడ్డి పురుషోత్తమాయగూడెంలో సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామాన్ని జిల్లాలో ఒక రోల్‌మోడల్‌గా తీర్చిదిద్ది గ్రామ ప్రజల మన్ననలు పొందారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి తన తండ్రి ఆశయాలను నెరవేర్చాలని జిల్లా ప్రజలే కాకుండా నరేష్‌రెడ్డి అభిమానులు అభినవ్‌రెడ్డిని కోరుతున్నారు.

## భూసేకరణ ప్రక్రియ సత్వరమే పూర్తిచేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగవంతం చేయడంలో అవసరమైన భూసేకరణ ప్రక్రియను జాప్యంలేకుండా సత్వరమే పూర్తి చేయాలని సీఎం రేంవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థలసేకరణ వంటి పలుఅంశాలపై డా.బిఆర్. అంబేడ్కర్ సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టుకేసులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి పంపించాలన్నారు.రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదన్నారు.జాతీయరహదారుల నిర్మాణం, రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్, అదనపుకలెక్టర్ బెన్‌షాలోమ్, జనగామ ఆర్డిఓ గోపిరామ్, ఆర్ అండ్ బి ఈఈ స్వరూపరాణి, మైనింగ్ అధికారి విజయ్‌కుమార్, ఎఫ్ఆర్‌వో కొండల్‌రెడ్డి, జాతీయ రహదారుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్**

**-జిల్లా ప్రజావాణీలో 42దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకుని 42 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిష్కారంలో జాప్యం చేయొద్దని, దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తు పరిష్కార స్వభావాన్ని పిర్యాదుదారునికి తెలియ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దుర్గామాత

భూపాలపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

భూపాలపల్లి, మంజూరునగర్ లోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవిశరన్న వరాత్రి ఉత్సవాలు ఘనంగా మొదలయ్యాయి. నవరాత్రులు మొదటి రోజు కనకదుర్గా అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకులు హిమాన్స్ త్రివేది అమ్మవారికి అభిషేకం,అర్చన మరియు మహా చండీ పారాయణం చేశారు. ఈ పూజ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, ఆలయ ధర్మకర్తలు గండ్ర వెంకట రమణా రెడ్డి జ్యోతి పాల్గొన్ని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

దుగ్గొండి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మిస్తారన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి చిన్న పిల్లలకు టీకాలు వేయించే విధంగా చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మన చుట్టుఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మి, హెచ్‌వీ సంధ్యారాణి, ఏఎన్ఎం కోమల, సునిత, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్ ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు అధైర్యపడోద్దు

దుగ్గొండి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



యూరియా కోసం రైతులు అధైర్యపడోద్దని మండల వ్యవసాయ అధికారి మాధవి, ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముద్దునూరు, లక్ష్మీపురం, తిమ్మంపేట గ్రామాల్లో యూరియా బస్తాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా రైతులు లైన్లో నిలబడి క్రమపద్ధతిలో తీసుకోవాలన్నారు. ముద్దునూరుకు 444 బస్తాలు, 20 మెట్రిక్ టన్నులు, లక్ష్మిపురం 333 బస్తాలు 15 మెట్రిక్ టన్నులు, తిమ్మంపేటకు 333 బస్తాలు 15 మెట్రిక్ టన్నులు పంపిణి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు హనుమంతు, వైజయంతి, రాజేష్, విజయ్‌నాయక్, సీవో బిక్షపతి, సిబ్బంది సుధాకర్, తడుక సందీప్, రాజబాబు, రాకేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు

నెక్కొండ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు రెండావుల రజితకు ఇందిరమ్మ ఇల్లు మంజురు కాగా సోమవవారం వారి ఇంటికి భూమి పూజ చేసి, ప్రొసీడింగ్ కాపీని టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి అందించారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కిఅశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయి కృష్ణ, గ్రామపంచాయతీ కార్యదర్శి సదానందం, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు,మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, రామాలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీష రాము, పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్ర బోయిన శ్రీకాంత్,కాంగ్రెస్ నాయకులు నేతుల సారంగపాని, తాల్లపెల్లి భాస్కర్,పెదకాసు మల్లయ్య, రెండావుల రవి యాదవ్, శేషగిరి,గొల్లపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు

## డిజిటల్ మోసాలు పొంచి ఉన్నాయి

**-యువత అప్రమత్తంగా ఉండాలి**

**-ఆర్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్ చిన్మయికుమార్**

చెన్నారావుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం ఎంతో వేగంగా అభివృద్ధి చెందిన నేటి రోజుల్లో సాంకేతిక ఆర్థిక మోసాలు పొంచి ఉన్నందున యువత అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఆర్‌బిఐ చీఫ్ జనరల్ మేనేజర్, రీజనల్ డైరెక్టర్ చిన్మయికుమార్ అన్నారు. స్థానిక జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఫైనాన్షియల్ లిటరసి ప్రోగ్రామ్, స్వచ్ఛత మీ సేవా 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు ఆర్థిక డిజిటల్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. యువకులు వీటిపట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ముందస్తుగా అప్రమత్తం కావడం ఎంతో మంచిదన్నారు. ఎంతో మంది సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో మోసాలు చేస్తున్నారన్నారు. అవి ఎలా చేస్తున్నారో వాటి వల్ల ముఖ్యంగా యువత ఎలా నష్టపోతున్నారో వివరించారు. విద్యార్థులు తాము నిత్యం ఉపయోగిస్తున్న కంప్యూటర్, ల్యాప్‌టాబ్, మొబైల్స్‌లతో తగిన భద్రత కలిగి ఉండాలన్నారు. అలాగే పచ్చదనం పరిశుభ్రత వంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం మంచిదన్నారు. కళాశాల ఆవరణంలో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్‌బిఐ ముంబాయి చీఫ్ జనరల్ మేనేజర్ ఆర్ గిరిధరన్ తెలంగాణ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీకరే భాస్కర్‌రావు, ఆర్‌బీఐ హైదరాబాద్ జనరల్ మేనేజర్ సుప్రభాత్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిజిఎం కమలాకర్ పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జానకి, ఓఎస్‌డి చంద్రశేఖర్‌రెడ్డి, అకాడమిక్ డీన్ డా.అహ్మద్ పాష, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుతో పాటు వివిధ విభాగాల అదిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో కొలువుదీరిన దుర్గామాతలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్టింప చేశారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక చెన్నారావుపేటలోని సిద్దేశ్వరాలయంలో దుర్గామాతను బాల త్రిపుర సుందరి అలంకరణలో ఏర్పాటు చేశారు. అలాగే పలువురు యువకులు దుర్గామాతను ప్రతిష్టింప చేశారు. అలాగే శివాలయం వద్ద భవాణి మాలను ధరించారు. తొమ్మిది రోజుల పాటు దుర్గామాతకు రోజుకో రీతిలో పూజలు నిర్వహించనున్నారు.

## కాళేశ్వరంలో దేవి వైభవ ప్రవచనాలు

మహదేవపూర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ప్రతి రోజు సాయంత్రం 5గంటల నుండి సాయాంత్రం 6గంటల వరకు ప్రముఖ ప్రవచనకర్త బ్రహ్మశ్రీ పాలెపు చంద్రశేఖర్ శర్మచే దేవి వైభవ ప్రవచన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎస్.మహేష్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున భక్తులు, కాళేశ్వరం గ్రామస్థులు పాల్గొని అమ్మవారి మహత్యాన్ని విని తరించాలని కోరారు.

## బిఆర్ఎస్ నాయకులు అవాస్తవ ఆరోపణలు మానుకోవాలి

**-యువజన కాంగ్రెస్ నాయకులు సుందిళ్ళ ప్రభుదాస్**

కాటారం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



అవినీతి ఆరోపణలు లేని దుద్దిళ్ళ కుటుంబంపై బిఆర్ఎస్ నాయకులు మంతిభ్రమించి చేస్తున్న అవాస్తవ ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.మంథని నియోజకవర్గంలో గత 10 సంవత్సరాల కాలంలో మీ నాయకుడు వెంకటాపూర్ వేదికగా జరిపించిన ఇసుక అక్రమ రవాణా మంథని నియోజకవర్గానికి తెలుసునని అన్నారు. ఇసుక అక్రమ రవాణాతో కట్టుకున్న రాజాగృహాల సంగతి ప్రజలకు తెలుసని, అక్రమ ఇసుక ట్రాక్టర్‌లలో తరలిస్తున్న వాటిని పోలీసులు వాళ్ళ డ్యూటీలలో భాగంగా పట్టుకుంటే దాన్ని మా నాయకులకు అంటగట్టడం మీ అవివేకానికి నిదర్శనమన్నారు. 10 సంవత్సరాలలో జరిగిన ఇసుక అక్రమ రవాణా లారీల క్రింద నలిగిన ప్రాణాలకు బాధ్యులు మీ నాయకుడు కాదా అని ప్రశ్నించారు. మంథని నియోజకవర్గం ప్రజలు మేల్కొన్నారు కాబట్టే మీ నాయకునికి బుద్ధి చెప్పారన్నారు. అయినా కానీ మీకు బుద్ధి రావట్లేదని, తెలంగాణ రాష్ట్రంలో మంథని నియోజకవర్గంలో అవినీతి మచ్చలేని నాయకులు ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, శ్రీనుబాబులని అన్నారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని మాట్లాడే మీరే, ఇసుక అక్రమ రవాణాను మా నాయకుడు కట్టడి చేస్తే విమర్శలు చేస్తూ ద్వంద్వ వైఖరి ప్రదర్శించే మీ బుద్ధి మార్చుకోండన్నారు. రాబోయే రోజుల్లో మంథని నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అనవాల్లు లేకుండా ప్రజలు చేస్తారన్నారు. ఇకనైనా మీ బుద్ధి మార్చుకోవాలని హెచ్చరిస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు సుందిళ్ళ ప్రభుదాస్, బొడ్డు రాజశేఖర్, బీరెల్లి మహేష్,మేడిపల్లి కిరణ్, బానోత్ రాజు నాయక్, డోంగిరి రవి, జాడి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేసి నిర్దేశించిన బొగ్గు లక్ష్యానికి చేరుకోవాలి

**-జెన్కో ఐఆర్టీసీ డైరెక్టర్ నాగ్య**

**-తాడిచర్ల గనిని సందర్శించిన జెన్కో ఐఆర్టిసి డైరెక్టర్**

మల్హర్‌రావు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తాడిచర్ల బ్లాక్-1 ఉపరితల బొగ్గు గనిని జెన్కో ఐఆర్టీసీ డైరెక్టర్(కోల్ అండ్ లాజిస్టిక్) నాగ్య సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా నాగ్య గని వ్యూ పాయింట్ నుండి ఓసీపీలో జరుగుతన్న పని స్థితిలో బొగ్గు ఉత్పత్తి వివరాలను ఏఎమ్మార్ అధికారులను ఆడిగి తెలుసుకున్నారు. ఓపెన్‌కాస్ట్ పాన్లు, పర్యావరణం కోసం తీసుకుంటున్న జాగ్రత్తలు, సేఫ్టీ ప్రికాషన్స్ను నాగ్యకు ఏఎమ్మార్ అధికారులు వివరించారు. ఉపరితల బొగ్గు గనులు జరుగుతున్న పనులు, మైన్‌లో అధికారులు తీసుకుంటున్న జాగ్రత్తలను పరిశీలించి అభినందించారు. అనంతరం నాగ్య మాట్లాడుతూ... అధికారులు, కార్మికులు సమన్వయంతో పని చేసి నిర్దేశించిన బొగ్గు లక్ష్యాని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్మార్ సీఈఓ డీఎల్ఆర్ ప్రసాద్, కేటీపీ ఓవైఎం సీఈ శ్రీప్రకాష్, ఎస్ఈ రామకృష్ణ, ముత్యంరావ్, జెన్కో జనరల్ మేనేజర్ మోహన్ రావు, తాడిచర్ల ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, సీనీయర్ జనరల్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తి, మైన్ మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశంస పత్రం అందుకున్న మారేపల్లి కొమురయ్య

టేకుమట్ల సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:



గత 20 సంవత్సరాల నుండి అంబేద్కర్ యువజన సంఘం లో పనిచేసే అంబేద్కర్ ఆశయాలను కొనసాగించడంలో నిరంతరం పనిచేసిన మారేపల్లి కొమురయ్యకు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎల్లయ్య, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేశారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలోని హనుమకొండ సైన్స్ అండ్ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించిన అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వీరిని సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నదుపాక ఎల్లయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లయ్య హాజరై మాట్లాడుతూ. గత 20 సంవత్సరాలుగా అంబేద్కర్ సంఘంలో మహానీయుల ఆశయాలు సిద్ధాంతాలు కొనసాగిస్తూ వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలతో పాటు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్న టేకుమట్ల మండల కేంద్రానికి చెందిన మారేపల్లి కొమురయ్యను సన్మానించి ప్రశంస పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మల అంబేద్కర్, తాపెట్ల వీరన్న, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ యాదగిరి, సురేందర్, సీనియర్ నాయకులు రౌతు రమేష్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు తప్పని యూరియా తిప్పలు

**మన గ్రోమోర్ వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతన్నలు**

చిట్యాల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

రైతన్నలకు యూరియా కష్టాలు తీరడం లేదు. యూరియా పంపిణీ కేంద్రాల వద్ద నిత్యం దారులు తీరడం పరిపాటిగా మారింది. మండల కేంద్రంలోని మన గ్రోమోర్ వద్ద సోమవారం యూరియా పంపిణీ చేశారు. విషయం తెలుసుకున్న రైతన్నలు గ్రోమోర్ సెంటర్ వద్ద భారీగా చేరుకుని బారులు తీరారు. పట్టేదారు వాస్తు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డులతో బారులు తీరారు. అయితే ఆదివారం, సోమవారం సాయంత్రం మండలంలో భారీ వర్షం కురిసింది. పంటలకు అదనుగా వర్షం కురవడంతో రైతన్నలు పత్తి, మిర్చి, కులాలకు యూరియా అత్యవసరంగా మారింది. దీంతో రైతన్నలు కుస్తీలు పడుతూ బారులు తీరుతున్నారు. ఒక్కో రైతుకు ఒక యూరియా వస్తా గ్రోమోర్ అధికారులు సిబ్బంది పంపిణీ చేస్తున్నారు. కంప్యూటర్ లో నమోదు అనంతరం యూరియాను పంపిణీ చేస్తున్నారు. ఆకలి, ద ప్పులకు ఓర్చి రైతన్నలు గంటల తరబడి క్యూ లైన్ లలో నిలబడి నిస్సహాయత స్థితికి చేరుకుంటున్నారు. ప్రభుత్వాలపై దుమ్మెత్తి పోస్తూ, శాపనార్థాలతో వెను తిరుగుతున్నారు. ఇప్పటికైనా రైతులకు సరిపడా యూరియా ను అందించాలని ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



## అంబేద్కర్ వాదిపుల్ల మల్లయ్యకు ఘన సన్మానం

చిట్యాల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ వాది, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్యను ఉమ్మడి వరంగల్ జిల్లా అంబేద్కర్ సంఘం నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఉత్తమ సేవ పురస్కార అవార్డును అందించారు. అంబేద్కర్ వాదాన్ని గ్రామ ,మండల, జిల్లాస్థాయిలో బలంగా మల్లయ్య చాటారని ఆయన సేవలను కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షు డాక్టర్ మధుపాక ఎల్లయ్య , ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మంకాల యాదగిరి లు ఉత్తమ సేవా పురస్కార అవార్డును అందించి, శాలువాలతో ఘనంగా సత్కరించారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రౌతు రమేష్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు బొమ్మల అంబేద్కర్ , తప్పెట్ల వీరన్న ,సురేందర్ అంబేద్కర్ వాది కొమురయ్య పాల్గొన్నారు.

## వేప చెట్టుకు నిప్పు పెట్టిన ఆకతాయిలు

**ఎస్సై చొరవతో మంటల ఆర్పివేత**

చిట్యాల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న వేప భారీ వృక్షానికి ఆకతాయులు నిప్పు అంటించారు. గమనించిన స్థానికులు పోలీసులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న ఎస్ఐ శ్రావణ్ కుమార్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. పాఠశాల ఆవరణలో ఉన్న మంచినీటి బోరు బావి నుండి పైపుల ద్వారా నిప్పు అర్పించారు. అయితే అప్పటికే భారీ మొత్తంలో వృక్షం మొదటి భాగం 6 ఫీట్ల వరకు అంటుకుంది. అగ్నిమాపక శఖటానికి సమాచారం ఇచ్చారు. భూపాలపల్లి అగ్నిమాపక సిబ్బంది వచ్చి పూర్తిస్థాయిలో నిప్పును చల్లార్చారు. గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి చెట్టుకు నిప్పు అంటించి ఉంటారని పోలీసులు భావించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవికుమార్, కానిస్టేబుల్ లాల్ సింగ్, హోంగార్డు రాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బండారి సదయ్య, హై స్కూల్ ఉపాధ్యాయుడు బుర్రసదయ్య, వేల్పుల రాజ్ కుమార్,స్థానికులు గుర్రం తిరుపతి, చిలుముల శ్రీనివాస్, కోడెల మహేష్, సురేష్, లు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. అయితే ఈ వృక్షం కింద చదువుకుని ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయిల్లో, ఉద్యోగాల్లో చేరారు. సుమారు దీని వయసు 45 ఏళ్లు ఉంటుందని స్థానికుల అంచనా .

## గ్రామాలలో కొలువుదీరిన దుర్గ మాత ఆలయాలు

**మండపాల లో విద్యుత్ దీపాల తో అలంకరణ**

గొల్లపల్లి, ప్రభాతవార్త :

దుర్గామాత శరన్నవరాత్రోత్సవాలు మండలంలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో శ్రీ కళ్యాణ రామచంద్రస్వామి ఆలయం, భక్తాంజనేయ స్వామి ఆలయం,వాసవి మాత ఆలయంలో వైశ్య సంఘ ఆద్వర్యం లో వాసవి మాత నవరాత్రి ఉత్సవాలు,చందోలి, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం రాఘవపట్నం , శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయం వెనుగుమట్ల, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం భీమ్రాజ్ పల్లె, లోతునూర్, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వెంగళపూర్, శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం మల్లన్న పేట, శ్రీ మార్కండేయ స్వామి ఆలయం రంగధాముని పల్లి, శ్రీ దుర్గా మాత ఆలయం శ్రీరాముల పల్లె, తదితర గ్రామాలలో భక్తిశ్రద్ధలతో మహిళలు మంగళహారతులతో తరలిరాగా మేల తాళాలతో దుర్గామాత విగ్రహాలను, వాసవి మాత ఉత్సవ విగ్రహాన్ని శోభాయాత్రగా తరలించి ఏర్పాటుచేసిన ఆలయాలు, ్నమటపాలలో ప్రతిష్ఠించారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్‌గా మోడెం ఉమేష్ గౌడ్

**గౌడ సంఘం అధ్యక్షునిగా తడక మల్లేష్ గౌడ్**

రేగొండ,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త :



గీత కార్మికుల ఐకమత్యం, అభివృద్ధికి నిదర్శనంగా ప్రతి గీత కార్మికుడు కృషి చేయాలని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ గా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మోడెం ఉమేష్ గౌడ్ పేర్కొన్నారు. గీతా కార్మికులు ప్రతి ఏటా మాదిరిగానే తాటి చెట్లు ఎక్కే కార్మికులు అక్టోబర్ మాసంలో కొత్త తాళ్లను ఎంపిక చేసుకునే సందర్భంగా సోమవారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో చైర్మన్ ఉమేష్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నూతన ఆలయ కమిటీ చైర్మన్ తో సహా సభ్యులను ఎన్నుకోగా, గౌడ సంఘం అధ్యక్షులుగా తడక మల్లేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్ గా మరోసారి ఉమేష్ గౌడ్ ఎంపిక కాగా, సభ్యులుగా పాలకుర్తి శ్రీను గౌడ్, కొండ మల్లయ్య గౌడ్, గుండెబోయిన రాజు గౌడ్, మాడగాని సారయ్య గౌడ్, గండి వెంకన్న గౌడ్, మాడగాని శంకర్ గౌడ్, మోటపోతుల సంతోష్ గౌడ్, భైరగాలి రాజేందర్ గౌడ్, ఒరుగంటి తిరుపతి గౌడ్ ఆలయ సభ్యులుగా ఎన్నికగా, గౌడ సంఘం అధ్యక్షులుగా మల్లేష్ గౌడ్ తో పాటు కొండ తిరుపతి గౌడ్, బండి కొమురయ్య గౌడ్, మాడగాని సమ్మయ్య గౌడ్, మచ్చిక కుమారస్వామి గౌడ్, కోడేటి మొగిలి గౌడ్, గండి తిరుపతి గౌడ్, తడక సతీష్ గౌడ్, కత్తి శంకర్ గౌడ్, తాళ్ల పెల్లి సుధాకర్ గౌడ్ లను గీత కార్మిక నాయకుల సూచన మేరకు ఎన్నుకోవడం జరిగిందని ఆలయ చైర్మన్ ఉమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఉమేష్ గౌడ్ మాట్లాడుతూ.. గీతా కార్మికులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని, కార్మికుల కుటుంబంలో ఇలాంటి ఆపదలు వచ్చిన మందుండాలని, అభివృద్ధిలో మన వంతు సహకారాన్ని ఎప్పటికీ అందిస్తూ ముందుకు సాగాలని ఉమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.

## ఘనంగా ప్రారంభమైన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు

**అశేషంగా తరలివచ్చిన భక్తులు**

ఎండపల్లి ప్రభాతవార్త,

మండలంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుంచి ఘనంగా ప్రారంభమైనాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి మాలలు వేసుకున్నారు. గుల్ల కోట లోని పరివార సమేత దుర్గా దేవి మండపానికి అమ్మవారి దీక్ష చేపట్టడానికి వివిధ భక్తులు అశేషంగా తరలివచ్చారు. మొదటగా విగ్రహ దాత ఇంటి నుండి సంగీత వాయిద్యాలతో డీజే చప్పుల్లతో,భక్తులు హారతులు తీసుకొని పెద్ద సంఖ్యలో తరలివెళ్లి , హనుమాన్ ఆలయం నుండి, డీజే చప్పుల్లతో భక్తుల ఏకరూప దుస్తులతో కోలాట నృత్యాలు, చేస్తూ అమ్మవారిని మండపానికి,తీసుకువచ్చే దృశ్యం ,ప్రత్యేకతను సంతరించుకుంది,,ఆలయ నిర్వహకులు, విగ్రహ దాత దేవి నాగజ్యోతి,సుధాకర్ దంపతులు ,ఉత్సవ కమిటీ ,సభ్యులు మాల సంఘం యువత ,ఆధ్వర్యంలో, కనీవినీ ఎరుగని రీతిలో, ఏర్పాటు చేసిన మండపంలో ప్రధాన అర్చకులు అరుట్ల రంగాచార్యులు శాస్త్రోక్త మంత్రాల మధ్య శరన్నవరాత్రి ఉత్సవాల కోసం ప్రత్యేక పూజలు చేశారు,

